తరంగాలు
రిపోర్టర్లు కావలెను
అతి తక్కువ కాలంలో తెలుగు రాష్ట్రాల్లో అత్యంత ప్రజాదరణ పొందుతున్న 'తరంగాలు' జాతీయ దినపత్రిక నందు పనిచేయుటకు తెలంగాణ, ఆంధ్రప్రదేశ్‌లోని అన్ని జిల్లాలోని అన్ని మండలాల నుండి రిపోర్టర్లు కావలెను.
సంప్రదించండి...
94949 23460

ఎడిటర్ : గద్దం నాగరాజు
జాతీయ దిన పత్రిక
RNI . TELTEL / 2022 / 83463
# తరంగాలు
Tharangalu Daily News Paper
ప్రతి అక్షరం.... సామాన్యుడి అస్త్రం...

హైదరాబాద్
మంగళవారం
30 జూలై 2024
సంపుటి : 02
సంచిక : 55
పేజీలు : 10
వెల రూ.5.00

Epaper : WWW.tharangalu.comEpa
Published From: Hyderabad,Circulated: Hyderabad,Nalgonda,Khammam,Rangareddy,sangareddy,Warangal,Kurnool,Kadapa,Amaravathi,Krishna




# నేటి నుంచి లక్షన్నర రుణాల జమ



- జులై 31 కంటే ముందే మాఫీ చేస్తామని స్పష్టం
- ఇచ్చిన హామీ మేరకు రుణమాఫీ
- ఆగస్ట్ పదిహేనులోగా 2లక్షల మాఫీ
- సిఎం రేవంత్ ప్రకటనతో పక్కాగా కార్యాచరణ

తరంగాలు హైదరాబాద్,

ఆగస్టులో రుణమాఫీ పక్రియ పూర్తి చేసి మాట నిలబెట్టుకుంటామని సీఎం రేవంత్‌రెడ్డి చేసిన ప్రకటన మేరకు కార్యాచరణ సాగుతోంది. రూ.1.50 లక్షల్లోపు పంటరుణం ఉన్న ప్రతి రైతుకు రెండో విడతగా జులై 31 కంటే ముందే మాఫీ చేస్తామని స్పష్టం చేశారు. రైతుల ఖాతాల్లో ఇప్పటికే రూ.6,093 కోట్లు జమ చేశాం. వచ్చే నెల 2 నుంచి 14వ తేదీ వరకు విదేశీ పర్యటనకు వెళ్తున్నాను. తిరిగివచ్చిన వెంటనే రూ.2 లక్షల్లోపు ఉన్న -మిగతా 2 లో



## ముగిసిన లాల్‌దర్వాజ బోనాలు

### రెండ్రోజుల పాటు వైభవంగా వేడుకలు

హైదరాబాద్, రెండ్రోజుల పాటు జరిగిన లాల్‌దర్వాజ బోనాలు ఎంతో వైభవంగా ముగిశాయి. యాపకొమ్మలు చేతిలో పట్టుకొని.. బోనాలను నెత్తిమీద పెట్టుకొని.. ఆడబిడ్డలు ఆలయాలకు పోటెత్తారు. ఇంటిల్లిపాది సల్లంగా చూడు తల్లి.. అంటూ.. అమ్మవారికి మొక్కులు చెల్లించుకున్నారు. శివసత్తుల పూనకాలు, పోతరాజుల విన్యాసాలు, -మిగతా 2 లో



## హైదరాబాద్‌లో శాంతిభద్రతలు దారుణం

- పట్టపగలే హత్యలు జరుగుతున్నా పట్టింపేది
- అసెంబ్లీలో ప్రస్తావించిన ఎమ్మెల్యే అక్బరుద్దీన్

హైదరాబాద్

తెలంగాణ అసెంబ్లీలో ఏఐఎంఐఎం ఎమ్మెల్యే అక్బరుద్దీన్ ఒవైసీ సంచలన ఆరోపణలు చేశారు. హైదరాబాదులో అన్ని పోలీస్ స్టేషనులకు లంచాలు, మామూళ్లు వెళ్తున్నాయని అక్బరుద్దీన్ ఆరోపించారు. ఈ విషయం చెప్పడానికి తాను ఎవరికీ భయపడనని, నిజాలు నిర్భయంగా మాట్లాడుతానంటూ అసెంబ్లీలో చర్చలో భాగంగా -మిగతా 2 లో

# బిజెపి చక్రవ్యూహంలో ప్రజలు విలవిల



- భయం గుప్పిట్లో అన్ని రంగాల ప్రజలు
- అగ్నివీర్‌లను మోసం చేస్తోన్న ప్రభుత్వం
- ఓ ఇద్దరి ప్రయోజనం కోసం పనిచేస్తున్న మోడీ
- బడ్జెట్ ప్రసంగంలో రాహుల్ ఘాటు విమర్శలు
- తిప్పికొట్టిన ఎంపిలు, మంత్రులు

తరంగాలు న్యూఢిల్లీ,

లోక్‌సభ బడ్జెట్ సమావేశాలు వాడీవేడీగా కొనసాగుతున్నాయి.బడ్జెట్ పై ప్రసంగం వేళ విపక్షనేత రాహుల్ గాంధీ చేసిన వ్యాఖ్యలతో తీవ్ర దుమారం చెలరేగింది. ఇద్దరు ప్రముఖ పారిశ్రామికవేత్తలు దేశంలోని మౌలిక సదుపాయాలను నియంత్రిస్తున్నారని రాహుల్ వ్యాఖ్యానించడం ఇందుకు కారణమయ్యింది. వ్యాపారవేత్తల పేర్లను ప్రస్తావించడంపై స్పీకర్ ఓం బిర్లా అభ్యంతరం వ్యక్తం చేశారు. దీంతో అధికార, విపక్ష సభ్యుల వాదనలతో సభలో కొద్దిసేపు గందరగోళం నెలకొంది. ఈ క్రమంలో -మిగతా 2 లో



## ఆత్మరక్షణలో పడ్డప్పుడల్లా అబద్ధాల ప్రకటనలు

తరంగాలు హైదరాబాద్,

పాలకపక్షం ఆత్మరక్షణలో పడ్డప్పుడల్లా ముఖ్యమంత్రి సత్య దూరమైన అంశాలను లేవనెత్తుతూ సభను పక్క దారి పట్టిస్తున్నారని సిద్దిపేట ఎమ్మెల్యే తన్నీరు హరీశ్‌రావు మండిపడ్డారు. అసెంబ్లీ లాబీలో మీడియాతో హరీశ్‌రావు చిట్ చాట్ చేశారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డిపై సభా హక్కుల ఉల్లంఘన తీర్మానం ఇస్తామని అన్నారు. సభా నాయకుడు ఆదర్శంగా ఉండాల్సింది పోయి సభలో అబద్దాలు మాట్లాడుతున్నారని విమర్శించారు.గత సమావేశాల్లో మేడిగడ్డ దగ్గర కాళేశ్వరం ప్రాజెక్టు సాధ్యం కాదని రిటైర్డ్ ఇంజినీర్లు నివేదిక ఇచ్చినా మాజీ సీఎం కేసీఆర్ పట్టించుకోలేదని అబద్ధమాడారని ధ్వజమెత్తారు. రిటైర్డ్ ఇంజినీర్ల వాదన వేరే లాగా ఉంటే సీఎం మరోలా చెప్పి సభను తప్పుదోవ పట్టించారని ఆక్షేపించారు. నిన్నటి సమావేశంలో విద్యుత్ మీటర్లపై కూడా తప్పుడు పత్రంతో సీఎం సభను తప్పుదోవ పట్టించారని అన్నారు. తనకు కావాల్సిన వాక్యం చదివి మిగతా పదాలు వదిలేశారని అన్నారు. ఉదయ్ -మిగతా 2 లో

## రైతుల సమస్యలను మీ రాష్ట్రాల్లో తీర్చండి



### పార్లమెంటులో మాట్లాడడం కాదు..ఆచరించండి
### రాహుల్ వ్యాఖ్యలపై మండిపడ్డ కిషన్ రెడ్డి

తరంగాలు న్యూఢిల్లీ,

ప్రతిపక్ష నేత, కాంగ్రెస్ ఎంపీ రాహుల్ గాంధీ సోమవారం పార్లమెంట్‌లో రైతు సంక్షేమంపై చేసిన వ్యాఖ్యలపై కేంద్ర మంత్రి జి కిషన్‌రెడ్డి మండిపడ్డారు. రైతు సంక్షేమంపై రాహుల్ గాంధీ మొసలి కన్నీరు కార్చడం విడ్డూరంగా ఉందంటూ ఎద్దేవా చేశారు. పార్లమెంటులో రాహుల్ గాంధీ చెప్పిన మాటలు తెలంగాణ, కర్ణాటక, హిమాచల్ ప్రదేశ్ వంటి కాంగ్రెస్ పాలిత రాష్ట్రాల్లో ఎందుకు అమలు చేయడం లేదని ప్రశ్నించారు. తెలంగాణలో -మిగతా 2 లో

## విద్యుత్ కొనుగోళ్లు, ప్లాంట్ల ఏర్పాట్లలో అవినీతి

- విద్యుత్ విచారణ కమిషన్ ఏర్పాటుతో ముచ్చెమటలు
- కమిషన్ రద్దు చేయాలని కెసిఆర్ ఎందుకు కోర్టుకు వెళ్లారు
- విద్యుత్ సివిల్ పనులన్నీ అనుయాయులకు కేటాయింపు
- అసెంబ్లీలో గత ప్రభుత్వ విధానాలపై రేవంత్ విమర్శలు



హైదరాబాద్

విద్యుత్ కొనుగోళ్లు, ప్లాంట్ల ఏర్పాటు తదితర విషయాల్లో అసెంబ్లీలో వాడీవేడి చర్చ జరిగింది. గత ప్రభుత్వ అక్రమాలను వెల్లడిస్తూ సిఎం రేవంత్ ఘాటు విమర్శలు చేశారు. అలాగే విద్యుత్ కమిషన్ విసయంలో ఛైర్మన్‌ను మార్చాలని సుప్రీం సూచించిందే తప్ప.. విచారణను ఆపమనలేదని అన్నారు. విచారణ ఆపాలని కోర్టుకు వెళ్లిన కెసిఆర్.. -మిగతా 2 లో

# నేటినుంచి లక్షన్నర రుణాల జమ

(మొదటి తరువాయి)

రైతుల రుణాల మొత్తాన్ని మాఫీ చేస్తాం. రైతుల రుణం తీర్చుకుని వారికి కృతజ్ఞత తెలియజేస్తాం అని ప్రకటించారు. దీంతో ఈ నెలాఖరుకు లక్షన్నర లోపు రుణాలు మాఫీ కానున్నాయి. తెలంగాణ రైతులు ఎంతగానో ఎదురు చూసిన రైతు రుణమాఫీ కార్యక్రమాన్ని ఎట్టకేలకు కాంగ్రెస్ ప్రభుత్వం చేసి చూపించింది. మొదటి విడతగా లక్ష మేరకు రుణాలు మాఫీ చేయాలని సర్కార్ నిర్ణయం తీసుకుని.. దాన్ని అమలు చేసింది. అలాగే జూలై నెలాఖరు వరకు లక్షన్నర.. ఆగష్టు 15 నాటికిమొత్తం రెండు లక్షల రుణాబకాయిలను రైతుల తరఫున ప్రభుత్వం బ్యాంకులకు చెల్లించేలా ఇప్పటికే సీఎం రేవంత్ రెడ్డి ప్రకటన చేశారు. ఇచ్చిన మాట ప్రకారం ఈనెల 18న సాయంత్రం ముఖ్యమంత్రి రుణమాఫీని విడుదలచేశారు. లక్ష వరకు రుణాలు మాఫీ చేసినట్లు ప్రకటించారు. దీంతో రైతులు హర్షం వ్యక్తం చేశారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీలను కాంగ్రెస్ ప్రభుత్వం ఒక్కొక్కటిగా నెరవేరుస్తూ వస్తోంది. అందులో ముఖ్యమైనది రైతురుణమాఫీ. అధికారంలోకి వచ్చిన వెంటనే తెలంగాణ రైతాంగానికి రెండులక్షల రుణమాఫీ చేస్తామని ఎన్నికల సమయంలో రేవంత్ హామీ ఇచ్చారు. బీఆర్ఎస్ హాయంలో చేయలేనిది తాము చేసి చూపిస్తామని చెప్పడమే కాదు.. చేసి చూపించారు సీఎం రేవంత్. ఇప్పటికే లక్ష రుణాలు మాఫీ చేసిన కాంగ్రెస్... రెండో విడత రుణమాఫీకి రంగం సిద్ధం చేసింది. మంగళవారం రెండో విడత రైతు రుణమాఫీ చేయాలని ప్రభుత్వం నిర్ణయించింది. లక్షన్నరలోపు ఆరు లక్షల మంది రైతులకు రుణాలను మాఫీ చేయనున్నారు. ఇందుకోసం ప్రభుత్వనికి ఏడు వేల కోట్లు అవసరం. గతంలో లక్ష రూపాయల వరకు రుణమాఫీ చేసిన ప్రభుత్వం12 లక్షల మందికి ఆరు వేల కోట్లు పంపిణీ చేసిన విషయం తెలిసిందే. మొదటి విడతలో లక్ష రూపాయల వరకు రుణాలను ప్రభుత్వం మాఫీ చేసింది. సుమారు పదకొండున్నర లక్షల మంది రైతుల ఖాతాల్లో రూ.7వేల కోట్లు జమ చేసినట్లు వివరించారు. నిధులు విడుదల కావడంతో రాష్ట్రవ్యాప్తంగా లబ్ధిదారులు రైతువేదికల వద్ద సంబురాలు చేసుకున్నారు. రైతు రుణమాఫీకి రూ. 31 వేల కోట్లను కాంగ్రెస్ ప్రభుత్వం ఖర్చు చేస్తుంది. రుణమాఫీ నిధులను వేరే అప్పులకు జమ చేయవద్దని ఇప్పటికే బ్యాంకర్లకు ప్రభుత్వం ఆదేశాలు జారీ చేసింది. భూమికి సంబంధించిన పట్టాదారు పాస్‌పుస్తకంపై రుణం ఉన్న ప్రతి రైతు కుటుంబానికీ రూ.2 లక్షల రుణమాఫీ పథకం వర్తిస్తుందని చెప్పారు. కేవలం కుటుంబాన్ని నిర్ధారించేందుకు మాత్రమే రేషన్ కార్డును పరిగణనలోకి తీసుకుంటామని, రేషన్ కార్డులు లేనంత మాత్రాన ఆ రైతులకు అన్యాయం జరగనివ్వబోమని సీఎం రేవంత్ స్పష్టం చేశారు. బ్యాంకుల్లో రుణమాఫీ నగదు జమ చేయడంతో మంత్రులు, ఎమ్మెల్సీలు, ఎమ్మెల్యేలు లబ్ధిదారులతో కలిసి సంబరాలు చేసుకున్నారు. రైతు కుటుంబాన్ని గుర్తించడానికి ఆహార భద్రతాకార్డు వివరాలు ప్రామాణికంగా రుణమాఫీ ఉంటుందని ప్రభుత్వం మార్గదర్శకాల్లో పేర్కొంది. సెంబరు 12, 2023 నాటికి రైతుకు ఉన్న రుణం, లేక రెండు లక్షల వరకు ఏది తక్కువైతే దాన్ని పొందేందుకు రైతులు అర్హులు. అలాగే రెండు లక్షల మించిన రుణం ఉన్న రైతులు ఆపైన ఉన్న రుణాన్ని మొదట చెల్లించాల్సి ఉంటుందనే నిబంధన ఉండగా, ఆ తరువాతనే రుణమాఫీ పొందే వెసులుబాటు కల్పించింది.

# ముగిసిన లాల్‌దర్వాజ బోనాలు

(మొదటి తరువాయి)

దప్పుదరువులతో సిటీ బస్తీలన్నీ దద్దరిల్లాయి. ప్రతిష్టాత్మక లాల్‌దర్వాజ సింహవాహిని ఆలయానికి భక్తులు పోటెత్తారు. హైదరాబాద్‌లో లాల్ దర్వాజా బోనాలు ఘనంగా జరుగుతున్నాయి. అమ్మవారి కోసం ప్రత్యేక ఘటం ఏర్పాటు చేశారు. భక్తులు అమ్మవారికి మొక్కులను చెలించుకుంటున్నారు. మహంకాళి అమ్మవారికి బోనాలను భక్తులు సమర్పించారు. 23 ప్రధాన ఆలయాలో బోనాల జాతర ఘనంగా కొనసాగింది. బోనాల సందర్భంగా పలు ఆలయాల్లో భక్తుల కోసం అన్నదానాలకు ఏర్పాట్లు చేసారు. ఆలయాలన్నింటిని ప్రత్యేకంగా ముస్తాబు చేశారు. మహిళలు భక్తిశ్రద్ధలతో అమ్మవారికి బోనాలు సమర్పించి..మొక్కులు చెల్లించుకున్నారు. అలాగే చార్మినార్ భాగ్యలక్ష్మి దేవాలయం, హరిబౌలి అక్కన్న మాదన్న దేవాలయం, గౌలిపుర భారతమాత అమ్మవారి ఆలయం, మీరాలం మండిలోని శ్రీ మహంకాళేశ్వర దేవాలయంతోపాటు ఉప్పుగూడ మహంకాళి ఆలయాల్లోనూ భక్తులు ప్రత్యేక పూజలు చేశారు. ఆదివారం సింహవాహిని అమ్మవారికి డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క పట్టువస్త్రాలు సమర్పించారు. హరిబౌలి అక్కన్న మాదన్న మహంకాళి అమ్మవారికి మంత్రి శ్రీధర్‌బాబు, దేవాదాయశాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ శైలజా రామయ్యార్‌లతో కలిసి పట్టు వస్త్రాలు అందించారు. మీరాలం మండి మహంకాళేశ్వర అమ్మవారికి మంత్రి జూపల్లి కృష్ణారావు, చార్మినార్ భాగ్యలక్ష్మి అమ్మవారికి మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి పట్టు వస్త్రాలను సమర్పించారు. సింహవాహిని అమ్మవారికి మంత్రులు శ్రీధర్‌బాబుతోపాటు కొండా సురేఖ, పొన్నం ప్రభాకర్, లాల్‌దర్వాజా, మేకలబండ ప్రాంతంలో కొలువుదీరిన నల్లపోచమ్మకు ప్రత్యేక పూజలు చేశారు. అలాగే కేంద్ర సహాయ మంత్రి బండి సంజయ్, ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న తదితరులు అక్కన్న మాదన్న, సింహవాహిని ఆలయాల్లో ప్రత్యేక పూజలు చేశారు.ం

# బిజెపి చక్రవ్యూహంలో ప్రజలు విలవిల

(మొదటి తరువాయి)

జోక్యం చేసుకున్న పార్లమెంటరీ వ్యవహారాల శాఖ మంత్రి కిరణ్‌రిజిజు.. రాహుల్‌కు సభానియమాలు తెలియవంటూ విమర్శించారు. అందుకు బదులిచ్చిన రాహుల్.. అధికార పక్ష నేతల వ్యవహారశైలికి అనుగుణంగా స్పందిస్తామన్నారు. గుత్తాధిపత్యాన్ని మరింత బలోపేతం చేయడమే బడ్జెట్ ముఖ్య ఉద్దేశమని రాహుల్ గాంధీ ఆరోపించారు. దేశంలో భయానక వాతావరణం నెలకొందన్నారు. చక్రవ్యూహం ద్వారా ఈ భయం వ్యాపిస్తోందన్న రాహుల్.. భాజపా ఎంపీలతో సహా రైతులు, కార్మికులు, ప్రతి ఒక్కరూ అందులో చిక్కుకుంటున్నారని అన్నారు. అగ్నివీర్‌లను కేంద్రం మోసం చేస్తోందన్న రాహుల్.. వీరి పింఛను కోసం బడ్జెట్ లో రూపాయి కూడా కేటాయించలేదన్నారు. పంటలకు కనీస మద్దతు ధర ఇవ్వాలని రైతులు ఆందోళన చేసినప్పటికీ.. ఇప్పటివరకు ప్రభుత్వం నుంచి స్పష్టమైన హామీ లభించలేదన్నారు. వేల సంవత్సరాల క్రితం హరియాణాలోని కురుక్షేత్రలో అభిమన్యుడిని చక్రవ్యూహంలో బంధించి హత మార్చారు. చక్రవ్యూహంలో హింస, భయం ఉంటాయి. అభిమన్యుడు అందులో చిక్కుకొని బలైపోయాడు అని రాహుల్ గాంధీ పేర్కొన్నారు. ప్రస్తుతం కేంద్రంలో ఉన్న ప్రభుత్వం చక్రవ్యూహాన్ని నిర్మిస్తే.. కుల గణన చేపట్టి దాన్ని విచ్ఛిన్నం చేస్తామని ఉద్ఘాటించారు.ప్రధాని మోదీ నేతృత్వంలోని బీజేపీ ప్రభుత్వంపై ప్రతిపక్ష నేత, కాంగ్రెస్ ఎంపీ రాహుల్ గాంధీ తారాస్థాయిలో విరుచుకుపడ్డారు. 2024 బడ్జెట్ మధ్య తరగతి ప్రజలను మోసం చేసిందని ఆరోపించారు. బీజేపీ ప్రభుత్వం మధ్యతరగతికి ద్రోహం చేసింది. ఇండెక్సేషన్ ప్రయోజనాలను తొలగించి, మధ్యతరగతి ప్రజలను వెన్నుపోటు పొడిచిందని వ్యాఖ్యానించారు. బీజేపీ ప్రభుత్వం ఆధునిక చక్రవ్యూహాన్ని నిర్మించిందని.. అందులో రైతులు, విద్యార్థులు, మధ్యతరగతి వారు, సమాజంలోని ఇతర వర్గాలు చిక్కుకొని ఉన్నారన్నారు. దీర్ఘకాలిక లాభాలపై పన్ను విధించడంతో.. మధ్య తరగతి ప్రజలు ఇబ్బందులు ఎదుర్కుంటున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. దేశంలోని అన్ని వర్గాలను బీజేపీ భయపెడుతోందని ఆరోపించారు. కేంద్రమంత్రులతో పాటు నేతలు సైతం భయపెడుతున్నారని.. దేశవ్యాప్తంగా భయాందోళన పరిస్థితులు నెలకొన్నాయని ధ్వజమెత్తారు. ట్యాక్స్ టెర్రరిజంతో వ్యవస్థ ఆగమవుతోందని అన్నారు. పలు రకాల ట్యాక్సుల పేర్లతో ప్రజలను దోచుకుంటోందని ఆరోపించారు. పద్మవ్యూహం కమలం ఆకారంలో ఉంటుందని.. బీజేపీ గుర్తుని ఉద్దేశిస్తూ రాహుల్ వ్యాఖ్యానించారు. పద్మవ్యూహం లాంటి కమలం పార్టీ దేశంలో అధికారంలో ఉందని, అందుకే రైతులుభయపడుతున్నారని అన్నారు. మహాభారతంలో పద్మవ్యూహాన్ని ఆరుగురు నియంత్రిస్తే.. ఇప్పుడు మోదీ, అమిత్ షా, మోహన్ భగవత్, అజిత్ దోవల్, అంబానీ, అదాని లాంటి వారు కంట్రోల్ చేస్తున్నారని నిప్పులు చెరిగారు. కేంద్రంలోని ప్రభుత్వం అదానీ, అంబానీల కోసమే ఉందంటూ రాహుల్ గాంధీ మండిపడ్డారు. ఒక్క నిరుద్యోగికి కూడా ఉద్యోగం ఇవ్వలేని పరిస్థితి ఉందని చెప్పారు. ఒకవైపు పేపర్ లీక్, మరోవైపు నిరుద్యోగ చక్రబంధంలో దేశం ఉందని.. ఇంటర్న్‌షిప్ వల్ల యువతకు ఒరిగేదేమీ లేదని పేర్కొన్నారు. కాళ్ల విరగ్గొట్టి.. మీద బ్లాంకెట్ వేసినట్లు ఉందంటూ తూర్పారపట్టారు. అగ్నివీర్‌ల పెన్షన్‌కు బడ్జెట్‌లో ఒక్క రూపాయి కూడా కేటాయించలేదని, మధ్యతరగతిని పూర్తిగా విస్మరించారని ఆగ్రహం వ్యక్తం చేశారు. కనీసం మద్దతు ధర ఇవ్వాలని రైతులు చాలాకాలం నుంచి అడుగుతున్నారని.. కానీ బ్జడెట్‌లో దాని ప్రస్తావనే లేదని నిప్పులు చెరిగారు. ఇదిలావుండగా.. రాహుల్ ప్రసంగిస్తున్న సమయంలో బీజేపీ ఎంపీలు అభ్యంతరం వ్యక్తం చేశారు. ఆయన ప్రసంగాన్ని అడ్డుకోవడానికి ప్రయత్నించారు. అప్పుడు స్పీకర్ ఓంబిర్లా కలగజేసుకొని అభ్యంతరం తెలిపారు. ఒకరు ప్రసంగిస్తున్నప్పుడు ఇలా అడ్డుతగలడం సబబు కాదని.. సభా మర్యాదలను పాటించాలని కోరారు. ఈ క్రమంలో దేశ భద్రతకు సంబంధించిన సున్నితమైన అంశమైన 'అగ్నిపథ్' పథకాన్ని రాహుల్ గాంధీ తప్పుదోవ పట్టిస్తున్నారని రక్షణశాఖ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ పేర్కొన్నారు. ఇదే అంశంపై పార్లమెంటులో ప్రకటన చేసేందుకు సిద్ధంగా ఉన్నాట్టు తెలిపారు. మరోవైపు బ్జడెట్‌పైనా విపక్ష నేత అపోహలు వ్యాప్తి చేసేందుకు ప్రయత్నిస్తున్నారని, దీనిపై కేంద్ర ఆర్థికమంత్రి నిర్మలా సీతారామన్ వివరణ ఇస్తారని అన్నారు. 'దేశ సరిహద్దు రక్షణలో జవాన్లు నిమగ్నమై ఉంటారు. జాతీయ భద్రతకు సంబంధించి సున్నితమైన అంశమిది. అగ్నివీర్ సమస్యపై దేశాన్ని తప్పుదోవపట్టించేందుకు ప్రయత్నాలు జరుగుతున్నాయి. స్పీకర్ అవకాశం ఇచ్చినప్పుడు ఓ ప్రకటన చేసేందుకు సిద్ధంగా ఉన్నా' అని తెలిపారు.

# హైదరాబాద్‌లో శాంతిభద్రతలు దారుణం

(మొదటి తరువాయి)

ఇలా వ్యాఖ్యానించారు. తెలంగాణ అసెంబ్లీలో బడ్జెట్ చర్చలో భాగంగా సోమవారం అక్బరుద్దీన్ మాట్లాడుతూ.. 'ఏసీపీ ర్యాంక్ అధికారి నాకు ఫోన్ చేసి పోలీస్ స్టేషన్ కోసం డబ్బులు అడిగారు. పీఎస్ కోసం మమ్మల్ని డబ్బులు అడగటం ఏంటి. మీకు వచ్చే మామూళ్లు, లంచాలు ఏమయ్యాయి. ఆ డబ్బులు అయిపోయాయా? వాటితో మీరు పోలీస్ స్టేషన్ కట్టుకోలేరా? ఇదేంటో స్పీకర్ గారు మీరే చెప్పండి. ప్రభుత్వం ఇలాంటి పనులపై ఫోకస్ చేయాలని అన్నారు. హైదరాబాద్‌లో లా అండ్ ఆర్డర్ సమస్య ఉంది. ఇదే విషయంపై అసెంబ్లీలో హరీష్ రావు, నేను మాట్లాడితే లా అండ్ ఆర్డర్ బాగుంది అని మంత్రులు చెబుతున్నారు. మళ్లీ నిన్న నగరంలో 3 హత్యలు అయ్యాయి. ఇంటి ముందు నిల్చున్న వారిని కొట్టడం కాదు. నేరస్తులను, దొంగలపై ప్రతాపం చూపించండి. నేరస్థులను పట్టుకోవడం టాస్క్ ఫోర్స్ పోలీసుల పని కానీ, వాళ్లు రాత్రి పూట సామాన్యుల మీద, అది కూడా ఇంటి ముందు నిల్చున్న వారిపై లాఠీఛార్జ్ చేస్తున్నారు. హైదరాబాద్‌లో పోలీసులు రాత్రిపూట డ్యూటీలు చేస్తూ, పగటి పూట పడుకుంటున్నారా. అందుకే నగరంలో పగటిపూట హత్యలు జరుగుతున్నాయని' అక్బరుద్దీన్ ఒవైసీ సంచలన వ్యాఖ్యలు చేశారు. హైదరాబాద్ లో లా అండ్ ఆర్డర్ ఎక్కడుంది. నగరంలో ఎటు చూసినా నేరాలు ఘోరాలు జరుగుతున్నాయి. నగరంలో లా అండ్ ఆర్డర్ పై ఆరోపణలు చేయగా, అంతా ఓకే అని చెబుతున్నారు. మంత్రి అలాంటిదేమీ లేదని చెప్పిన మరుసటి రోజే నగరంలో మూడు హత్యలు జరిగాయంటే ఏమని అర్థం చేసుకోవాలి. ఇంట్లో ఎవరికైనా అనారోగ్యం సమస్య వస్తే, బయటకు వస్తే పోలీసులు కొడుతున్నారు. కొట్టారని బయటకు రాకుండా ఇంట్లోనే కూర్చోవాలా అని ప్రశ్నించారు. ఐటీ ఉద్యోగులు అయితే అర్ధరాత్రి వేళ ఇంటికి వెళ్తారు, వారిపై సైతం వివరాలు కనుక్కోకుండా లాఠీ ఛార్జ్ చేస్తున్నారని పోలీసులపై ఆరోపణలు చేశారు.

# రైతుల సమస్యలను మీ రాష్ట్రాల్లో తీర్చండి

(మొదటి తరువాయి)

రైతులకు ఇచ్చిన హామీలపై రాహుల్ ఎందుకు మాట్లాడట్లేదని ధ్వజమెత్తారు. తెలంగాణ ఎన్నికల సమయంలో కాంగ్రెస్ మేనిఫెస్టోలో రైతులకు, వారి సంక్షేమానికి అనేక హామీలు ఇచ్చింది. వీటిల్లో రైతులు, కౌలు రైతులకు రూ.15,000 , వ్యవసాయ కూలీలకు రూ. 12,000 , మద్దతు ధరపై బోనస్‌గా రూ.500 ఇస్తామని ప్రగల్భాలు పలికారు. వీటిలో ఏ ఒక్క హామీని తెలంగాణ ప్రభుత్వం అమలు చేయట్లేదని, వీటిని అమలు చేసే దిశగా ముందు రాహుల్ దృష్టి సారించాలని కిషన్ రెడ్డి చురకలంటించారు. 2004 నుంచి 2014 మధ్య కాలంలో యూపీఏ అధికారంలో ఉన్నప్పుడు రైతులను నిర్లక్ష్యం చేసిన సంగతి గుర్తుచేశారు. 2013లో పార్లమెంట్ సాక్షిగా యూపీఏ ప్రభుత్వ హయాంలో చెప్పిన మాటలు మర్చిపోయారా? స్వామినాథన్ కమిటీ సిఫార్సులను ఆమోదించలేమని అప్పటి వ్యవసాయ శాఖ మంత్రి శరద్ పవార్ సభా వేదికపై చెప్పిన సంగతి గుర్తులేదా? అని కిషన్ రెడ్డి ప్రశ్నించారు. ఉత్పత్తి వ్యయంపై 50 శాతం కనీస మద్దతు ధరను అందించడం మార్కెట్ అవకతవకలకు దారితీస్తుందని, ఉత్పత్తి వ్యయానికి మధ్య యాంత్రిక అనుసంధానం కొన్ని సందర్భాల్లో ప్రతికూల ఉత్పాదకతను కలిగిస్తుందని అప్పటి యూపీఏ ప్రభుత్వం పేర్కొనలేదా? అని ఆయన ప్రశ్నించారు. ఇకపై కాంగ్రెస్ పార్టీ మొసలి కన్నీరును ప్రజలు, రైతులు నమ్మే స్థితిలో లేరని ఘాటు వ్యాఖ్యలు చేశారు. సోమవారం లోక్‌సభలో చర్చ సందర్భంగా ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ మాట్లాడుతూ రైతులకు చట్టబద్ధంగా ఎంఎస్‌పి ఇవ్వాలని డిమాండ్ చేశారు. దీనిపై స్పందిస్తూ కిషన్ రెడ్డి యూపీఏ ప్రభుత్వంపై నిప్పులు చెరిగారు. 2004 నవంబర్ 18న ప్రొఫెసర్ ఎం.ఎస్ స్వామినాథన్ నేతృత్వంలో 'నేషనల్ కమిషన్ ఆన్ ఫార్మర్స్ (ఎన్‌సిఎఫ్)' ఏర్పడిందని కిషన్ రెడ్డి కాంగ్రెస్‌కు గుర్తు చేశారు.

# విద్యుత్ కొనుగోళ్లు, ప్లాంట్ల ఏర్పాట్లలో అవినీతి

(మొదటి తరువాయి)

ఎందుకు విచారణను అడ్డుకుంటున్నట్లో చెప్పాలన్నారు. ప్రశోత్తారాలపై చర్చను సభాపతి గడ్డం ప్రసాద్ కుమార్ రద్దు చేశారు. ఆర్థిక నిర్వహణ , ఆర్థిక ప్రణాళిక, విద్యుత్ డిమాండ్స్‌పై చర్చ చేపసట్టారు. దీనిపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మాట్లాడుతూ.. గత బీఆర్ఎస్ ప్రభుత్వం విద్యుత్ ఒప్పందాల విషయంలో సత్యహరిశ్చంద్రుడి తరువాత కేసీఆరే అన్నట్లు వాళ్లు మాట్లాడుతున్నారని ఎద్దేవా చేశారు. ఛత్తీస్ ఘడ్, యాదాద్రి, భద్రాద్రి ఒప్పందాలపై వారే విచారణకు అడిగారని, వాళ్ల కోరిక మేరకే విచారణకు కమిషన్ నియమించామన్నారు.. కమిషన్ వద్దకు వచ్చి వివరాలు ఇవ్వాలని కోరితే కమిషన్‌పైనే ఆరోపణలు చేశారని విమర్శించారు. విచారణ కమిషన్ ముందు వాదన వినిపించకుండా కమిషన్ రద్దుచేయాలని కోర్టుకు వెళ్లారని, విచారణ కొనసాగించాల్సిందేనని సుప్రీంకోర్టు చెప్పిందని, అయితే కొత్త కమిషన్ ఛైర్మన్‌ను నియమించాలని న్యాయస్థానం చెప్పిందని సీఎంరేవంత్ రెడ్డి తెలిపారు. విచారణ కమిషన్‌కు కొత్త ఛైర్మన్‌ను సోమవారం సాయంత్రంలోగా నియమిస్తామన్నారు. తెలంగాణకు వాళ్లే ఏదో కొత్త వెలుగులు తెచ్చినట్లు మాట్లాడుతున్నారని.. వైఎస్ హయాంలో తీసుకున్న నిర్ణయాలతోనే హైదరాబాద్ నగరానికి నిరంతర విద్యుత్ సరఫరా జరిగిందని, ఏ ప్రాంతంలో విద్యుత్ ఉత్పత్తి చేస్తే ఆ ఆస్తులు సంబంధిత ఆస్తులు ఆ రాష్ట్రానికే చెందుతాయని చట్టం ఉందని ముఖ్యమంత్రి అన్నారు. కానీ ఉత్పత్తి ప్రాతిపదికన కాకుండా, వినియోగ ప్రాతిపదికన విభజన జరగాలని ఆనాడు జైపాల్ రెడ్డి కేంద్రాన్ని ఒప్పించారన్నారు. రాజ్యాంగంలో లేని ప్రత్యేక మినహాయింపు తెలంగాణకు ఇప్పించారని, 53.46 శాతం తెలంగాణకు, 46.54 శాతం ఏపీకి విద్యుత్ పంపిణీ చేసేలా జైపాల్ రెడ్డి తీవ్రంగా కృషి చేశారని, తెలంగాణ రాష్ట్రాన్ని చీకట్లు కమ్మకుండా చేశారని కొనియాడారు.

# ఆత్మరక్షణలో పడ్డప్పుడల్లా అబద్ధాల ప్రకటనలు

(మొదటి తరువాయి)

స్కీం ఒప్పందం చదివి వ్యవసాయ మీటర్లకు ఒప్పుకున్నట్టు భ్రమింపజేశారని ఏకిపారేశారు. పోతిరెడ్డిపాడుపై దివంగత మాజీ ముఖ్యమంత్రి వైఎస్ రాఝశేఖర్‌రెడ్డి హయాంలో తాము పదవుల కోసం పెదవులు మూసుకున్నామని రేవంత్ తమపై ఆరోపణలు చేశారని దుయ్యబట్టారు. పోతిరెడ్డిపాడుపై జీఓ రాకముందే తాము వైఎస్ కేబినెట్ నుంచి వైదొలిగామని స్పష్టం చేశారు. పదవుల కోసం పెదవులు మూసుకున్నది రేవంత్ రెడ్డి అనే విమర్శించారు. తానేదో తెలంగాణ ఛాంపియన్ అయినట్టు రేవంత్ మాట్లాడుతుంటే అందరూ నవ్వుకుంటున్నారని ఎద్దేవా చేశారు. తెలంగాణ ప్రకటన వెనక్కి పోతే తాము రాజీనామా చేశామని ఉద్ఘాటించారు. సీఎం రేవంత్ రెడ్డి కనీసం డూప్లికేట్ రాజీనామా కూడా చేయలేదని ఆక్షేపించారు. రేవంత్ లాంటి వారు రాజీనామా చేయలేదనే ఆనాడు బలిదానాలు జరిగాయని చెప్పారు. ఆనాటి అమరుల లేఖలు చూస్తే బలిదానాలకు కారణం ఎవరో తెలుస్తుందని తెలిపారు. తెలంగాణ ఉద్యమంలో రేవంత్ తెలంగాణ కోసం పని చేయలేదని విమర్శలు చేశారు.ఎల్ఆర్ఎస్ గురించి రేవంత్ అప్పుడు ఏం మాట్లాడారు ఇప్పుడేం చేస్తున్నారని ప్రశ్నించారు. మంత్రులు కోమటి రెడ్డి వెంకటరెడ్డి , మల్లు భట్టి విక్రమార్క , ఉత్తమ్ కుమార్ రెడ్డి ఎల్ఎర్ఎస్ ను ఫీజులు లేకుండా చేయాలని ఆనాడు డిమాండ్ చేశారని అన్నారు. ఇప్పుడేం చేస్తున్నారని అన్నీ ద్వంద్వ ప్రమాణాలేనని ఆరోపించారు. జైపాల్ రెడ్డి తెలంగాణకు ఏ పార్టీనైనా ఒప్పించారా అని నిలదీశారు. రుణ మాఫీపై రేవంత్ ది గోబెల్స్ ప్రచారం చేశారని దుయ్యబట్టారు. రూ.31 వేల కోట్లు రుణమాఫీకి అవుతుందని రూ.25 వేల కోట్లే బడ్జెట్‌లో పెట్టారని హరీశ్‌రావు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు.

# ఢిల్లీ లో విద్యార్థుల మరణం పట్ల సంతాపం

**-తె. సా. రచయితల సంఘం**

**-జిల్లా అధ్యక్షులు ఇమ్మడి రాంబాబు**



తరంగాలు/తొర్రూర్

తొర్రూర్ :సివిల్స్ సాధించాలనే కల సాకారం చేసుకునేందుకు దేశ రాజధాని ఢిల్లీ లోని రావు ఐఏఎస్ కోచింగ్ సెంటర్లో బేస్మెంట్లోకి భారీగా వదల పోటెత్తిన సంఘటనలో ముగ్గురు మృత్యువాత పడడం బాధాకరం అని తెలంగాణ సామాజికరచయితల సంఘంరాష్ట్ర అధ్యక్షుడు కామిడిసతీష్ రెడ్డి జిల్లా అధ్యక్షుడు ఇమ్మడి రాంబాబు లు అన్నారు.పార్కింగ్ స్టోర్రూం గా వుండాల్సిన చోట గ్రంధాలయం వుండడం పెద్ద తప్పిదం అని అందులో బీహార్ రాష్ట్రానికి చెందిన తానియా సోనీ తండ్రి మంచిర్యాల సింగరేణి లో సీనియర్ మేనేజర్ గా పని చేస్తున్నారని,రావూస్ కోచింగ్ సెంటర్ నిర్మాణం లో నిబంధనలు ఉల్లంఘించడం మరియు కనీస జాగ్రత్తలు తీసుకోవడం లో విఫలం అయ్యారని వారి నిర్లక్ష్యం మూలంగా ఎంతో భవిష్యత్తు వున్న ముగ్గురు మృత్యువాత పడడం అందరినీ దిగ్భ్రాంతికి గురి చేసిందనిఅన్నారు..దాల్విన్,శ్రేయ యాదవ్, తానియ సోనీ మరణించారని,.కోచింగ్ సెంటర్లో కి వరద మీరు చుట్టుముట్టడం ప్రమాదానికి కారణంగా తెలుస్తుందని అన్నారు.ఎన్నో ఆశలతో సివిల్ సర్వీసెస్ సాధించాలనే తాపత్రయంతో వివిధ ప్రాంతాల నుంచి వేలాది మంది విద్యార్థులు ఢిల్లీ నగరంలోని వివిధ ప్రాంతాల్లో కోచింగ్ తీసుకుంటున్న సందర్భాలు అనేకము ఉన్నాయని అన్నారు.కానీ వ్యవస్థ లోపం వల్ల రావుస్ ఐఏఎస్ అకాడమీ నిర్లక్ష్యం వల్ల ముగ్గురు నిండు ప్రాణాలు గాలిలో కలిసిపోవడం ప్రతి ఒక్కరికి బాధాకరం అని అన్నారు .మరో మారు ఇలాంటి ఘటనలు నరావృతం కాకుండా కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు తగు చర్యలు తీసుకోవాలని పౌర సమాజం కోరుతుందని అదేవిధంగా దేశవ్యాప్తంగా అన్ని రాష్ట్రాల్లో సివిల్ సర్వీసెస్, గ్రూప్స్ తదితర పోటీ పరీక్షలకు కోచింగ్ ఇచ్చే సెంటర్లను కూడా అధికారులు తనిఖీ చేయాలని లోపాలను ఎత్తిచూపి వారి మీద కఠిన చర్యలు తీసుకోవాలని మనవి. ఢిల్లీ ఘటనలో చనిపోయిన వారికి ప్రభుత్వం అన్ని విధాల ఆదుకోవాలని కోరుకుంటూ, వారి ఆత్మకు శాంతి కలగాలని అందరం కోరుకుందాం అని అన్నారు.

## అనారోగ్యంతో మృతిచెందిన బొడ్డు గాలమ్మ మైదం సుగుణ కుటుంబాలకు బియ్యం పంపిణీ



తరంగాలు , ఆలేరు ఆర్సీ :

యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు పట్టణంలోని స్థానిక 7వ వార్డులో ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య మార్గదర్శకత్వంలో ఆలేరు కాంగ్రెస్ పట్టణాధ్యక్షుడు ఎంఎ ఎజాజ్ ఆదేశానుసారం సుభాష్ నగర్ కాలనీలో ఇటీవల అనారోగ్యంతో మరణించిన బొడ్డు గాలమ్మ కుటుంబానికి, మైదం సుగుణ కుటుంబానికి 7వ వార్డు కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జ్ తాళ్లపల్లి మహేష్ బియ్యం పంపిణీ చేయడం జరిగింది. ఇట్టి కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు,పార్టీ అభిమానులు పాల్గొన్నారు.

## శ్రీరామలింగేశ్వరస్వామికి పూజలు చేసిన ఆలయ ఛైర్మన్

**-గుండెగానీ అయిలయ్య గౌడ్**



తరంగాలు ,ఆలేరు ఆర్సీ :

యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు(ఎం)మండల కేంద్రంలోని శ్రీ రామలింగేశ్వర స్వామి ఆలయంలో సోమవారం రోజున ఆలయం చైర్మన్ గుండెగానీ అయిలయ్య గౌడ్ శ్రీ రామలింగేశ్వర స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించినారు.శ్రీమాతాజీ ఎలక్ట్రికల్ యాజమాన్యం కుటుంబ సమేతంగా పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ పూజారి గంగాధర్ పంతులు చేతులమీదుగా పూజాకార్యక్రమాలు జరిపించారు.

# మానవ అక్రమ రవాణా హేయమైన చర్య

**-అందరం కలిసి కట్టుగా అక్రమ రవాణాను నిర్మూలిద్దాం**

**-మానవ అక్రమ రవాణా గోడపత్రిక ఆవిష్కరణ**

**-అడిషనల్,అడ్మిన్ డీసీపీ నరేష్ కుమార్**



తరంగాలు/ఖమ్మం జిల్లా బ్యూరో ఖమ్మం :

మానవ అక్రమ రవాణా హేయమైన చర్య అని దానిని అందరం కలిసి కట్టుగా నిర్మూలించాల్సిన అవసరం ఎంతైనా ఉందని అడిషనల్ , అడ్మిన్ డీసీపీ నరేష్ కుమార్ అన్నారు. మానవ అక్రమ రవాణా వ్యతిరేక దినోత్సవం(జూలై 30)ను పురస్కరించుకుని యాక్షన్ ఫర్ ఇంటిగ్రేటెడ్ డెవలప్మెంట్ (ఏఐడీ) సంస్థ, యాంటీ హ్యూమన్ ట్రాఫికింగ్ యూనిట్ ఆధ్వర్యంలో సోమవారం మానవ అక్రమ రవాణాకు వ్యతిరేకంగా రూపొందించిన గోడ పత్రికను డీసీపీ నరేష్ కుమార్ ఖమ్మం కమిషనరేట్ కార్యాలయంలోని తన చాంబర్లో విడుదల చేశారు. ఈ సందర్భంగా డిసిపి నరేష్ మాట్లాడుతూ... మానవ అక్రమ రవాణాపై ప్రతి సంవత్సరం జూలై 30న అవగాహన పెంచడానికి, అక్రమ రవాణా బాధితుల హక్కులను ప్రోత్సహించడానికి, రక్షించడానికి ఈలాంటి కార్యక్రమాలు ఎంతో ఉపయోగపడతాయని అన్నారు.మానవ అక్రమ రవాణా, ఆధునిక బానిసత్వం, దోపిడీని నియంత్రించడానికి కృషిచేయాలని అన్నారు. వ్యక్తుల అక్రమ రవాణా వ్యతిరేక దినోత్సవం సందర్భంగా యునైటెడ్ స్టేట్స్ యొక్క జాతీయ మానవ అక్రమ రవాణా అవగాహన దినోత్సవంను ప్రతి సంవత్సరం నిర్వహించి ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు. అత్యవసర సమయాల్లో డయల్ 100, 1098, 112, 87126 56858 తదితర నెంబర్లకు ఫోన్ చేసి తక్షణ సహాయం పొందొచ్చని తెలిపారు. ఐక్యరాజ్యసమితి తీర్మానం ద్వారా వ్యక్తుల అక్రమ రవాణాకు వ్యతిరేకంగా ప్రపంచ దినోత్సవం స్థాపించబడి 2014లో మొదటిసారిగా నిర్వహించబడిందని అన్నారు. మానవ అక్రమ రవాణాను అందరం కలిసి అడ్డుకోవాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో పోలీస్ యాంటీ హ్యూమన్ ట్రాకింగ్ యూనిట్ ఇంచార్జ్ సిఐ బాలాజీ, యాక్షన్ ఫర్ ఇంటిగ్రేటెడ్ డెవలప్మెంట్ డైరెక్టర్ పిఎస్-ఎస్ హరి ప్రసాదరావు,కో-ఆర్డినేటర్స్ శ్రీనివాస్, రాజేష్, ఏ.హెచ్.టి.యు సభ్యులు నరసింహారావు, కుటుంబరావు తదితరులు పాల్గొన్నారు.

## ఆర్టీసీ బస్సు ను అత్తగారింటికేసుకెళ్లిన ఘనుడు



తరంగాలు/నందికొట్కూరు ప్రతినిధి నందికొట్కూరు :

ఆర్టీసీ డ్రైవర్ కాకపోయినా ఆర్టీసీ బస్సును వేసుకొని అత్తగారింటికి వెళ్లిపోయిన ఘటన ఆత్మకూరు బస్ డిపోలో లో చోటుచేసుకుంది. ఆత్మకూరు డిపో నుండి తెల్లవారు జామున తెచ్చానని డ్రైవర్ దరగయ్య ఒప్పుకున్నా డు. విషయం తెలుసునా పోలీసులు ముచ్చుమర్రిలో బస్సును స్వాధీనం చేసుకున్నారు.భార్యని చూడటం కోసం అత్తగారింటికి వెళ్లడానికి బస్సులు గాని ఎలాంటి వాహనాలు లేనందువలన ఏకంగా ఆర్టిసి బస్సు ని వేసుకొని అత్తగారింటికి వెళ్ళాడు అల్లుడు.విషయం తెలుసుకున్న పోలీసులు బస్సును ఆపి అతన్ని అదుపులోకి తీసుకొని విచారించగా నా భార్య ఇదే గ్రామంలో ఉంది నా భార్యను చూసేందుకు ఏమి లేకపోవడంతో బస్టాండ్ లో బస్సు ఉందని, తాళ్ళాలు బస్సుకే ఉండటంతో బస్సును తెచ్చుకున్నానని పోలీసులకు సమాధానం చెప్పాడు. ఈ సంఘటన పగిడ్యాల మండలం ముచ్చుమర్రి గ్రామంలో చోటుచేసుకుంది.

## గొల్ల,కుర్మ,యాదవ సోదరలకు శుభవార్త చెప్పిన ఎమ్మెల్యే రాగమయి



తరంగాలు/ఖమ్మం జిల్లా బ్యూరో ఖమ్మం జిల్లా సత్తుపల్లి

గత ప్రభుత్వ కాలంలో లో గొర్రెలు కోసం అప్పులు తెచ్చి గొల్ల, కుర్మ, యాదవ కుటుంబ సోదరులు, మహిళలు డిడి లు తీసినా ఆ గొర్రెలు రాకపోగా ఆ డబ్బులు కోసం ప్రభుత్వ ఆఫీస్ లు, గత బి ఆర్ ఎస్ ప్రభుత్వం, బి ఆర్ ఎస్ పార్టీ రాజకీయ నాయకులు చుట్టూ సంవత్సరాలు తరబడి తిరిగినా,తెచ్చిన డబ్బులకు వడ్డీలు కట్టలేక ఆర్థిక ఇబ్బందులు తో రోడ్డున పడిన వందలాది మంది సత్తుపల్లి నియోజకవర్గం గొల్ల, కుర్మ, యాదవ కుటుంబ సభ్యుల ఆవేదన, ఆర్థిక, మానసిక ఇబ్బందులను సత్తుపల్లి నియోజకవర్గం ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ తెలుసుకున్నారు.గెలిచిన నాటి నుండి వారి సమస్యలను తెలుసుకొని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం,ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డికి, ఖమ్మం జిల్లా మంత్రికి ఖమ్మం జిల్లా కలెక్టర్ సంబంధిత అధికారులు పూర్తి వివరాలు తెలియజేసి వారి కష్ట, నష్టాలు తెలియజేసి సత్తుపల్లి నియోజకవర్గం లోని సత్తుపల్లి, వేంసూరు, పెనుబల్లి, కల్లూరు. మరియు తల్లాడ మండల పరిధిలోని సుమారు 2600 మంది కీ గాను గత వారం రోజులకు గాను సుమారు 800 మంది గొల్ల , కుర్మ, యాదవ లకు వారి డిడి డబ్బులు సత్తుపల్లి నియోజకవర్గం ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ ప్రత్యేక చొరవతో, వారి ప్రత్యేక శ్రద్ధ తో, ప్రతి రోజు అధికారులు తో మాట్లాడటం వల్ల తిరిగి డీడీ డబ్బులు ప్రభుత్వం ఇవ్వటం జరుగుతుంది. మరల మిగిలిన మిగతా గొర్ల, కుర్మ డీడీ బాధితుల కు ప్రభుత్వం 4,5 రోజుల్లో అందరికి డబ్బులు ఇవ్వటం జరుగుతుందన్నారు.ఆనాడు అసెంబ్లీ ఎన్నికల్లో గొల్ల,కుర్మ, యాదవ కుటుంబ సభ్యులకు ఇచ్చిన మాట ప్రకారం వారి బాధలను ఎమ్మెల్యే కుటుంబ బాధగా భావించి ప్రత్యేక చొరవతో వారి డిడి డబ్బులు రావటం తో గొర్ల,కుర్మ కుటుంబ సభ్యులు ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ కి సత్తుపల్లి నియోజకవర్గం గొల్ల,కుర్మ, యాదవ కుటుంబ సభ్యులు తెలియజేశారు.

## గంజాయి విక్రయిస్తున్న ఇద్దరు వ్యక్తులు అరెస్ట్



తరంగాలు/సుబేదారి క్రైమ్ :

గంజాయి విక్రయిస్తున్న ఒక వ్యక్తితో పాటు కొనుగోలు చేసేందుకు వచ్చిన మరొక వ్యక్తిని సోమవారం అరెస్టు చేసినట్లు సుబేదారి ఎస్సై శ్రీకాంత్ తెలిపారు.ఎస్సై శ్రీకాంత్ తెలిపిన వివరాల ప్రకారం హనుమకొండ బస్ స్టాండ్ రోడ్డుకు గల ఎస్టి పాల్ స్కూల్ వద్ద సోమవారం ఉదయం సుబేదారి ఎస్సై శ్రీకాంత్ తన సిబ్బందితో కలిసి వాహనాలు తనికీ చేస్తుండగా ఇద్దరు వ్యక్తులు బైక్ పై అంబేద్కర్ జంక్షన్ వైపు నుండి హనుమకొండ బస్ స్టాండ్ వైపు వస్తూ అనుమానాస్పదంగా కనిపించడంతో వారిని పట్టుకొని విచారించగా వారి పేర్లు 1. చౌలం దొరబాబు అలియాస్ వంశీ తండ్రి సత్యం, వయస్సు: 20 సం.లు, కులము: కోయ, వృత్తి: స్టూడెంట్, రమణక్కపేట గ్రామం, మంగపేట మండలం, ములుగు జిల్లా, బండి నడిపే వ్యక్తి తన పేరు 2. మంత్రి సంజయ్ కుమార్ తండ్రి శ్రీనివాస రావు, వయస్సు:20 సం.లు, కులము: పేరుక, వృత్తి: స్టూడెంట్, కమలాపురం గ్రామం, మంగపేట మండలం, ములుగు జిల్లా అని చెప్పారు. వంశీ తన స్నేహితుడైన కమల్ అనే వ్యక్తితో కలిసి గంజాయి త్రాగడానికి అలవాటు పడి ఇంకా గంజాయిని తక్కువ రేటుకు కొనుగోలు చేసుకొని వచ్చి ఇక్కడ ప్రజలకు మరియు అవసరం వున్న వారికి ఎక్కువ రేటుకు అమ్ముకొని సులబంగా డబ్బులు సంపాదించాలనుకొని కమల్ ఒరిస్సా నుండి గంజాయిని తీసుకొని రాగా వంశీ తీసుకొని చిన్న చిన్న ప్యాకెట్లు గా చేసి అమ్మడానికి తన రూమ్ లో పెట్టుకున్నాడు. సోమవారం వంశీ రూమ్ వద్దకు తన స్నేహితుడైన సంజయ్ కుమార్ వచ్చి తనకు త్రాగడానికి గంజాయి కావాలని అడగడంతో వంశీ అతనికి ఇవ్వడం గురించి చిన్న ప్యాకెట్ చేయడానికి తన రూమ్ వద్ద చేస్తే బయట వారికి వాసన వస్తుందని, వీలుకాకపోవడం తో హనుమకొండ బస్ స్టాండ్ వైపు నుండి హంటర్ రోడ్డు వైపు వెళ్తూ ఎవరు లేని ప్రదేశం చూసి అక్కడ ఇస్తానని తన వద్ద వున్న గంజాయి కవర్ ని పట్టుకొని సంజయ్ టూ వీలర్ బండిపై వారు ఇద్దరూ కలిసి వెళ్తుండగా వారిని పట్టుకొని వారి వద్ద వున్న 880 గ్రాముల గంజాయిని స్వాధీనం చేసుకొని,వారు నేరానికి వాడిన ఒక సెల్ ఫోన్ తో పాటు బజాజ్ కెటిఎమ్ 200 డ్యూక్ ను సీజ్ చేసి నిందితులపై కేసు నమోదు చేసినట్లు తెలిపారు.అదేవిధంగా ఒరిస్సా నుంచి గంజాయి తీసుకొచ్చిన కమల్ పరారీలో ఉన్నట్లు ఎస్సై శ్రీకాంత్ తెలిపారు.

## డ్రగ్స్ వద్దు ఆరోగ్యం ముద్దు పోస్టర్ ఆవిష్కరణ

**-భువనగిరి ఏసీపీ రవి కిరణ్ రెడ్డి**




తరంగాలు ,ఆలేరు ఆర్సీ :

యాదాద్రి భువనగిరి జిల్లాలో భువనగిరి ఏసీపి రవి కిరణ్ రెడ్డి చేతుల మీదుగా డ్రగ్స్ వద్దు, ఆరోగ్యం ముద్దు అనే పోస్టర్ ఆవిష్కరించడం జరిగింది.ఈ కార్యక్రమాలు డివైఎఫ్ఐ ఆధ్వర్యంలో నిర్వహించారు.

# న్యాయ స్థానాలలో రిజర్వేషన్లు అమలు చేయాలి





**-జేఎంఎం జాతీయ కార్యదర్శి ఆశోద భాస్కర్**
**-ఆగస్టు 7 8 9 తారీకులలో నిర్వహించే చలో ఢిల్లీ ని విజయవంతం చేయండి**

తరంగాలు/తొర్రూర్

తొర్రూర్: న్యాయస్థానాల్లో రిజర్వేషన్ అమలు చేయాలని జాతీయ మాల మహానాడు జాతీయ కార్యదర్శి ఆశోద భాస్కర్ డిమాండ్ చేశారు. సోమవారం తొర్రూర్ డివిజన్ కేంద్రంలో నిర్వహించిన ముఖ్య కార్యకర్తల సమావేశానికి మండల అధ్యక్షుడు అనపర్తి నాగేష్ అధ్యక్షత వహించగా ముఖ్యఅతిథిగా హాజరైన భాస్కర్ సంఘం జిల్లా అధికార ప్రతినిధి చిట్టమల్ల మహేష్, టిఎంజేఏ జిల్లా గౌరవ అధ్యక్షులు బొడ్డు అశోక్ తో కలసి మాట్లాడుతూ.. జాతీయస్థాయిలో మాల,మహార్ అనుబంధ కులాల సంక్షేమ కోసం ప్రత్యేక కమిషన్ ఏర్పాటు చేయాలన్నారు. కేంద్రంలో ఉన్న బిజెపి ప్రభుత్వం దళితులను విచ్ఛిన్నం చేసే కుట్రలను మానుకోవాలని డిమాండ్ చేశారు. మహిళా రిజర్వేషన్లు అమలు చేయకుండా కేంద్ర ప్రభుత్వం నిర్లక్ష్యం చేస్తుందని మండిపడ్డారు. బీసీలకు చట్టసభలో రిజర్వేషన్ చట్టం తీసుకురావాలన్నారు. రాజ్యాంగాన్ని అమలు చేసే పాలకులు కరెన్సీ నోటు పై అంబేద్కర్ ఫోటోను ముద్రించాలని కోరారు అనేక జాతీయ స్థాయి డిమాండ్ల పరిష్కారం కోసం జాతీయ మాల మహానాడు ఢిల్లీ వేదికగా గొంతెత్తి పోరుబాటకు సిద్ధమైందన్నారు.ఆగస్టు7,8,9 తారీఖులలో దేశ రాజధాని ఢిల్లీ లో సామాజిక చైతన్య దీక్షలు నిర్వహిస్తున్నామని, ప్రజాస్వామ్యవాదులు, అంబేద్కర్ వాదులు మాల బిడ్డలు బీసీలు పెద్ద ఎత్తున హాజరై చలో ఢిల్లీని విజయవంతం చేయాలని కోరారు.ఆగస్టు 1న మహబూబాబాద్ జిల్లా విస్తృత స్థాయి సమావేశానికి జిల్లాలో ఉన్న మాలలంతా పెద్ద ఎత్తున తరలిరావాలని కోరారు.ఈ కార్యక్రమంలో తొర్రూరు పట్టణ అధ్యక్షుడు గార అనిల్,జిల్లా ప్రచార కార్యదర్శి చదల యాకాంతం,మాల యువత జిల్లా నాయకులు ఎనమాల రాకేష్,నెల్లికుదురు మండల అధ్యక్షులు కారం ప్రశాంత్ స్థానిక యనమల శ్రీనివాస్ కిరణ్ రాజు తో పాటు తదితరులు పాల్గొన్నారు.

## కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయాలను ఆకస్మికంగా తనిఖీ చేసిన పాదనపు కలెక్టర్ మధుసూదన్ నాయక్



తరంగాలు/ఖమ్మం జిల్లా బ్యూరో ఖమ్మం

సోమవారం అదనపు కలెక్టర్ డి.మధుసూదన్ నాయక్ రఘునాధపాలెం, కామేపల్లి, సింగరేణి మండలాల్లో పర్యటించి కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయాలను ఆకస్మికంగా తనిఖీ చేశారు. విద్యాలయ ఆవరణ, లోపల పరిశీలించిన అదనపు కలెక్టర్, విద్యార్థినులకు కల్పిస్తున్న సౌకర్యాల గురించి అడిగి తెలుసుకున్నారు. విద్యాలయంలో తరగతుల నిర్వహణ, పాఠ్య పుస్తకాలు, యూనిఫామ్ అందించారా వంటి వివరాలను అడిగి తెలుసుకున్నారు. విద్యార్థినులకు అందిస్తున్న భోజన, కాస్మెటిక్ వివరాలను అడిగి తెలుసుకున్నారు. అందిస్తున్న ఆహారం రుచిగా, శుభ్రంగా ఉంటుందా, కోడి గుడ్డు, పండ్లు వంటి పౌష్టికాహారం అందిస్తున్నారా వివరాలను అదనపు కలెక్టర్ పరిశీలించారు.కూరగాయల, ఇతర వంట సామాగ్రి నిల్వలపై అధికారులకు సూచనలు చేశారు.విద్యాలయాలలోని టాయిలెట్స్, హాస్టల్ ప్రాంగణం, వంట చేసే ప్రాంతాలను పరిశీలించారు. స్టోర్స్ లోని సరుకులను పరిశీలించారు. తాజా సరుకులను అందించాలని, హాస్టల్ లోపల, పరిసరాల పరిశుభ్రతను పాటించాలని అదనపు కలెక్టర్ అన్నారు.అనంతరం సింగరేణి, ముదిగొండ, రఘునాధపాలెం, నేలకొండపల్లి తహసీల్దార్ల కార్యాలయాలను తనిఖీ చేసి ధరణి దరఖాస్తుల పెండింగ్, పరిష్కార సమస్యలపై ఆరా తీశారు. పెండింగ్ దరఖాస్తుల పరిష్కారానికి ప్రాధాన్యత ఇవ్వాలని తెలిపారు.రోజువారి లక్ష్యం పెట్టుకొని,దరఖాస్తుల పరిష్కారం త్వరితగతిన అయ్యేలా కార్యాచరణ చేయాలన్నారు.

## మిస్సింగ్ కేసును చేదించిన మిల్స్ కాలనీ పోలీసులు



తరంగాలు/మిల్స్ కాలనీ క్రైమ్ :

గోనెల రాజ్ కుమార్ అతని తల్లిదండ్రులు గోనెల లింగమూ ర్తి, వనమాల వారి మధ్య కుటుంబ కలహాల వల్ల ఇంటి నుండి ఎవరికి చెప్పకుండా తేది 05.7.7.2024 వెళ్ళిన ఫిర్యాది రావుల అశ్విని తండ్రి లింగ మూర్తి ఇచ్చిన ఫిర్యాదు మేరకు 8.07 2024 రోజున మిస్సింగ్ కేసు రిజిస్టర్ ఎండి. దర్యాప్తు చేపట్టిన మిల్స్ కాలనీ ని పోలీసులు సోమవారం రోజు ఉదయం మిల్స్ కాలనీ పోలీస్ స్టేషన్ లో ఫిర్యాది అశ్వినిని వారి కుటుంబ సభ్యులను అప్పగించారు.

## గోదాములను పరిశీలించిన రాష్ట్ర గిడ్డంగుల కార్పొరేషన్ చైర్మన్ రాయల



తరంగాలు/ఖమ్మం జిల్లా బ్యూరో ఖమ్మం :

రూరల్ మండలం లోని పెద్దతండా,ఖమ్మం వ్యవసాయ మార్కెట్, రఘునాథపాలెం మండలంలోని జింకలగూడెం గ్రామంలోని గోదాములను గిడ్డంగుల కార్పొరేషన్ చైర్మన్ రాయల నాగేశ్వరరావు సందర్శించారు.గోదాముల్లో ఉన్న నిల్వలను పరిశీలించారు.గోదాముల సామర్థ్యం తో పాటు ఎంతమంది హమాలీలు ఉన్నారు లాంటి తదితర వివరాలు అడిగి తెలుసుకున్నారు.ఏదైనా సమస్య ఉంటే తన దృష్టికి తీసుకురావాలని గోడౌన్ ఇంచార్జి కి నాగేశ్వరరావు సూచించారు.తొలిసారిగా గోడౌన్ కి వచ్చిన చైర్మన్ కి గోడౌన్ సిబ్బంది శాలువా తో సన్మానించారు.అనంతరం నాగేశ్వరరావు గోదాము ఆవరణలో మొక్కలు నాటారు.ఈ కార్యక్రమంలో ఖమ్మం నగర కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మహ్మద్ జావిద్, కిసాన్ కాంగ్రెస్ అధ్యక్షులు మోక్క శేఖర్ గౌడ్, ఆర్ ఎం. పద్మావతి,మేనేజర్ సుందర్ లాల్,కార్పొరేటర్ మలీదు వెంకటేశ్వర్లు,బచ్చలికూరి నాగరాజు,జెర్రిపోతుల అంజనీ, ఆనంద్,తదితరులు పాల్గొన్నారు.

## బహిరంగ ప్రదేశాలలో మద్యపానం సేవిస్తే కఠిన చర్యలు

**- సిఐ నాగార్జున,**



తరంగాలు మిర్యాలగూడ ప్రతినిధి

మిర్యాలగూడ ప్రజలకు అసౌకర్యం కలిగిస్తే సహించేది లేదు బహిరంగ ప్రదేశాల్లో మద్యపానం సేవించే వారిపై నిరంతర నిఘా రాత్రి వేళల్లో రోడ్లపై హల్ చల్ చేస్తే చర్యలు తప్పవ బహిరంగ ప్రదేశాలలో మద్యం సేవిస్తే డయల్ 100 ద్వారా సమాచారం ఇవ్వండి.ఆదివారం రాత్రి మిర్యాలగూడ పట్టణ పరిధిలోని బహిరంగ ప్రదేశాల్లో మద్యపానం సేవిస్తున్న 10 మంది ని గుర్తించి వారిపై కేసు నమోదు చేయడంతో పాటుగా వారికి కౌన్సిలింగ్ ఇచ్చారు. మిర్యాలగూడ టూ టౌన్ ఎస్ఐ లు, ట్రాఫిక్ ఎస్ఐ మరియు సిబ్బంది పాల్గొన్నారు.

## ప్రెస్ అకాడమీ చైర్మన్ ని మర్యాద పూర్వకంగా కలిసిన గౌడకంఠమ్ మాసపత్రిక ఎడిటర్ నోముల సిద్ధూ గౌడ్



తరంగాలు ,ఆలేరు ఆర్సీ :

యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు(ఎం) మండలం పల్లెర్ల గ్రామానికి చెందిన గౌడ కంఠమ్ జాతీయ మాసపత్రిక ఎడిటర్ నోముల సిద్ధూ గౌడ్ రాష్ట్ర ప్రెస్ అకాడమీ చైర్మన్ శ్రీనివాస్ రెడ్డిని మర్యాద పూర్వకంగా కలిశారు . ఈ సందర్భంగా నోముల సిద్ధూ గౌడ్ మాట్లాడుతూ రాష్ట్రంలో ఉన్న వర్కింగ్ జర్నలిస్టులు అందరికి అక్రిడేషన్ కార్డులు , ఇండ్ల స్థలాలు ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు . ముఖ్యంగా మా యాదాద్రి జిల్లాలో గత ప్రభుత్వం ఇండ్ల స్థలాల పట్టాలు కొందరికే ఇచ్చారని అవి కూడా పెండింగ్ లో ఉన్నాయని గుర్తు చేశారు . కొత్తగా మీ ఆధ్వర్యంలో ప్రతి ఒక్క వర్కింగ్ జర్నలిస్ట్ కి అక్రిడేషన్ తో సంబంధం లేకుండా ప్రభుత్వ పరంగా వచ్చే అన్ని సౌకర్యాలు జర్నలిస్టులకి అందించాలని కోరారు .

## పలు కుటుంబాలను పరామర్శించిన డిసిసిబి మాజీ చైర్మన్ గొంగిడి మహేందర్ రెడ్డి





తరంగాలు , ఆలేరు ఆర్సీ :

యాదాద్రి భువనగిరి జిల్లా మోటకొండూరు మండలం అమ్మనబోలు గ్రామంలో సామ దేశమ్మ, ఎండీ జమాల్, క్యాసగళ్ల నర్సయ్య, సంపంగి నరసింహ కుటుంబాలను సోమవారం రోజు నల్గొండ జిల్లా డీసీసీబీ మాజీ చైర్మన్ గొంగిడి మహేందర్‌రెడ్డి తదితరులు పరామర్శించి ధైర్యసాహసాలు తెలియజేసి ప్రగాఢ సానుభూతి, ఆర్థిక సహాయం అందించారు. కార్యక్రమంలో గ్రామశాఖ అధ్యక్షుడు బీస భిక్షపతి, మార్కెట్ మాజీ వైస్ చైర్మన్ నాయిని రామచంద్రారెడ్డి, బీస కృష్ణంరాజుగౌడ్, మండల ప్రధాన కార్యదర్శి ఎర్ర మల్లేష్ యాదవ్, మాజీ ఎంపీటీసీ పోలేపల్లి జ్యోతిలక్ష్మి స్వామి, కాసుల లవణ్ రెడ్డి, గొర్ల రాజు యాదవ్, సాయి రెడ్డి నర్సిరెడ్డి, సామ రవీందర్ రెడ్డి, యాగమతి అంజిరెడ్డి, యాగమతి మోహన్ రెడ్డి, బబ్బూరి కృష్ణ, ఎక్స్ ప్యాక్స్ డైరెక్టర్ పన్నాల నర్సిరెడ్డి, క్యాసగళ్ల కిష్టయ్య, కొలిపాక లక్ష్మణ్, మందుల కరుణాకర్, బండి నర్సయ్య, కాసగల్ల సురేష్ మరియు సైరెడ్డి కృష్ణా రెడ్డి, దాసరి సత్తిరెడ్డి, సామ జాన్ రెడ్డి, లోట్ల ఎల్లారెడ్డి, సంపంగి ఐలయ్య, రామళ్ల అజయ్, కానుగుల సాయి, కోల బద్రి, సంపంగి మల్లయ్య, క్యాసగళ్ల రామ నర్సయ్య తదితరులు పాల్గొన్నారు.

## కానుగంటి శ్రీశైలంకు రవీంద్ర నాథ్ ఠాగూర్ సేవా పురస్కారం



తరంగాలు ,ఆలేరు ఆర్సీ :

యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు(ఎం)మండల కేంద్రానికి చెందిన నీడ్స్ (మంచి పరిసరాల విద్య అభివృద్ధి సంస్థ) ఎన్జీవో ఫౌండర్ కానుగంటి శ్రీశైలంకు రవీంద్ర నాథ్ సేవ పురస్కారం దక్కింది.నీడ్స్ స్వచ్ఛంద సంస్థ ద్వారా,బాల కార్మికుల నిర్మూలనపై బాలల హక్కులపై అవగాహన, రైతుల సమస్యలపై రైతు చట్టాలపై అవగాహన, యువజన హక్కుల పై అవగాహన, మహిళా హక్కుల పై అవగాహన కార్యక్రమాలు, సేవాకార్యక్రమాలు చేపడుతున్నందుకు గాను జీసీఎస్ వల్లూరి ఫౌండేషన్,శ్రీ ప్రగతి ఫౌండేషన్ వారి సంయుక్త ఆధ్వర్యంలో ఇటీవల హైదరాబాద్ లోని హోటల్ సుప్రభాత్ లో నిర్వహించిన కార్యక్రమం జబర్దస్త్ నటుడు అప్పారావ్, సీని నటుడు పృథ్వీ రాజ్, హీరోయిన్ వాన్య ఆగర్వాల్, పోలీస్ అధికారి సీతయ్యల చేతుల మీదుగా అవార్డు అందజేసీ సన్మానించడం జరిగింది. ఈ సందర్భంగా శ్రీశైలం మాట్లాడుతూ నీడ్స్ స్వచ్ఛంద సంస్థ ద్వారా మరింత విస్తృత కార్యక్రమాలు చెపాడుతామని శ్రీశైలం అన్నారు.

## అంతరాష్ట్ర దొంగ అరెస్ట్

**-వెహికల్ ట్రాన్స్పోర్ట్ పేరుతో దొంగతనాలకు పాల్పడుతున్న అంతరాష్ట్ర దొంగలను పట్టుకున్న మట్టెవాడ పోలీస్ బృందం**




తరంగాలు/మట్టెవాడ:క్రైమ్.

.గత రెండు సంవత్సరాల కాలం నుండి ఉత్తరప్రదేశ్ ఆగ్రా కు చెందిన కృష్ణ కాంత్ సక్సేనా తండ్రి హర గోవింద్ సక్సేనా, వయసు : 37 సంవత్సరాలు, గ్రామం ఆవాస్ వికాస్ కాలనీ, సెక్టర్ 4, ఆగ్రా రాజస్థాన్ రాజస్థాన్ రాష్ట్రం పాలీ ప్రాంతానికి చెందిన అనిల్ సోమకి వికాస్ లు వివిధ ప్రాంతాలకు చెందిన ట్రాన్స్పోర్ట్ మరియు పార్సల్ సర్వీస్ వారి దగ్గర కస్టమర్ వెహికల్ ట్రాన్స్పోర్ట్ చేయుటకు వారి వద్ద డ్రైవర్ గా పని చేస్తూ, దూర ప్రాంతాలకు కారును ట్రాన్స్పోర్ట్ చేయుటకు వారికి వాహనం ఇచ్చినప్పుడు, ముగ్గురు కలిసి వాహనం యొక్క నంబర్ ప్లేట్ ని మార్చి ఎవరికి అనుమానం రాని విధంగా అట్టి వాహనంలో వచ్చి వరంగల్, హైదరాబాద్, బెంగళూరు ప్రాంతాలలో దొంగతనాలు చేయడం జరిగింది. అదే క్రమంలో తేదీ 22.6.2024 రోజున మహారాష్ట్ర గోండియా జిల్లాకు చెందిన వికాస్ అనే వ్యక్తి యొక్క ఎకోస్పోర్ట్ కారును జైపూర్ లో గల రిలీఫ్ రీ లొకేషన్ పార్సెల్ సర్వీస్ వారి వద్ద నుండి మహారాష్ట్ర గొండియాలో డెలివరీ కోసం తీసుకొని, అట్టి వాహనంలో పూర్వం దొంగతనాలకు పాల్పడిన విధంగానే వరంగల్ వచ్చి జూన్ 24 తారీకు తెల్లవారుజామున 4 గంటల ప్రాంతంలో హంటర్ రోడ్డు నందుగల ఓస్వాల్ ఎలక్ట్రికల్ షాప్ నుండి సుమారు రెండు లక్షల విలువ గల ఫినోలెక్స్ ఎలక్ట్రికల్ వైరు ను దొంగలించుకు వెళ్లడం జరిగింది. దీనిపై షాప్ యజమాని ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి సీసీ కెమెరాలు,టెక్నికల్ ఎవిడెన్స్ సహాయంతో సోమవారం ఆగ్రా కు చెందిన ఏ 1: కృష్ణ కాంత్ సక్సేన ను అరెస్టు చేసి అతని వద్ద నుండి నేరం చేయుటకు ఉపయోగించిన రెండు కార్లను (ఎకోస్పోర్ట్ కార్, మారుతి రిడ్జ్ కారును) స్వాధీనం చేసుకోవడం జరిగింది.ఈ కేసును చేదించుటలో ప్రతిభ కనపరిచిన ఎస్ఐ నవీన్ కుమార్, వారి సిబ్బంది అలీ, విజయ్, రాజు, తిరుపతి, నాగేశ్వరరావు, ఐటి కోర్ టీం సల్మాన్ ను వరంగల్ ఏసిపి నందిరాం, మట్టెవాడ ఇన్స్పెక్టర్ గోపి అభినందించారు.

తరంగాలు
Tharangalu Daily News Paper

# గంజాయి నిర్మూలనలో ప్రజలందరూ భాగస్వామ్యం కావాలి

**-సీఐ సంజీవ,ఎస్సై రాజ్ కుమార్**
**-ముగ్గురు గంజాయి సేవిస్తున్న నేరస్థులు అరెస్ట్**



**తరంగాలు/కేయుసి క్రైమ్:** గంజాయి,ఇతర మత్తు పదార్థాల నిర్మూలనలో ప్రజలందరూ భాగస్వామ్యం కావాలని కేయూసి సీఐ సంజీవ,ఎస్సై రాజ్ కుమార్ అన్నారు.గంజాయి సేవిస్తున్న ముగ్గురు యువకులను కేయూసి పోలీసులు సోమవారం పట్టుకున్నారు.పోలీసులు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి.వరంగల్ పోలీస్ కమిషనరేట్ పరిదిలోని కేయుసి ఎస్సై రాజ్ కుమార్ తమ సిబ్బందితో కలిసి ఓఆర్ఆర్ మీదుగా రెడ్డీపురం రోడ్డు వైపు పెట్రోలింగ్ నిర్వహిస్తుండగా పెగడపల్లి గ్రామం వద్ద చెట్ల పొదల మధ్యలో ముగ్గురు యువకులు కూర్చుని గంజాయి సేవించడాన్ని గమనించిన పోలీసులు వెంటనే ఆ ముగ్గురు వ్యక్తులను అదుపులోకి తీసుకున్నారు.వారిని పుల్లూరి రాజేష్ గ్రామం ఖానాపూర్, పపావత్ అనిల్ గ్రామం రాగం పేట, ఖానాపూర్, ఆలువాల విపిన్ కుమార్ గ్రామ ఎల్లాయి గూడెం చిన్నరావుపేటకు చెందిన వారుగా పోలీసులు గుర్తించారు.వారి వద్ద నుండి సుమారు 50గ్రాముల ఎండు గంజాయి, 2మొబైల్ ఫోన్లు స్వాదినం చేసుకుని కేయూసి పోలీస్ స్టేషన్ కు తరలించి వారిపై కేసు నమోదు చేసి,రిమాండ్ కు తరలించినట్లు ఎస్సై రాజ్ కుమార్ తెలిపారు.ఈ సందర్భంగా ఇన్స్పెక్టర్ సంజీవ మాట్లాడుతూ ప్రస్తుతం గంజాయి మీద ఉక్కు పాదం మోపడం కోసం దానిని నివారించడం కోసం మన రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా గంజాయి,ఇతర మత్తు పదార్థాలను నిర్మూలించడమే లక్ష్యంగా పోలీస్ వ్యవస్థ అహర్నిశలు కృషి చేస్తుందని తెలిపారు.గంజాయి సేవిస్తున్న నేరస్తులను పట్టుకున్న ఎస్సై రాజ్ కుమార్,సిబ్బంది ఎండి షబ్బీర్, శ్యామ్ రాజ్, రజిని కుమార్, సతీష్ కుమార్ లను కేయూసి ఇన్స్పెక్టర్ సంజీవ అభినందించారు.

## బిఆర్ఎస్ పార్టీ మండల కార్యాలయంలో ఘనంగా కేహెచ్ఆర్ జన్మదిన వేడుకలు



**తరంగాలు ,ఆలేరు ఆర్సీ :** యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు (ఎం) మండల కేంద్రములో బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు కే హెచ్ ఆర్ ఫౌండేషన్ అధినేత కొప్పుల హరిదీప్ రెడ్డి జన్మదినం సందర్భంగా మండల పార్టీ కార్యాలయంలో బీఆర్ఎస్వి మండల అధ్యక్షులు చంచు నాగరాజు ఆధ్వర్యంలో కేక్ కటింగ్ చేశారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్వి మండల సెక్రెటరీ జనరల్ గజ్జెల్లి మహేష్, ఆలేరు నియోజకవర్గం బీఆర్ఎస్వి ప్రధాన కార్యదర్శులు నాతి మల్లికార్జున్ గౌడ్,గట్టు విశాల్, ఆలేరు నియోజకవర్గ యూత్ ప్రధాన కార్యదర్శి పంజాల రాజు గౌడ్,శ్రీ రామలింగేశ్వర స్వామి దేవస్థానం కమిటీ డైరెక్టర్ కదిరె నవిన్,మల్ల క్రాంతి,బండ క్రిష్ణ యాదవ్,బొంత విఘ్నేష్,జెట్ట మహేష్, చంచు నరేందర్,మహ్మద్ షరీఫ్,శిగ శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

## శిక్షణను సద్వినియోగం చేసుకోవాలి

**-కథనపు కలెక్టర్, డి ఆర్ డి ఓ**





**తరంగాలు/ఖమ్మం జిల్లా బ్యూరో ఖమ్మం** శిక్షణను సద్వినియోగం చేసుకోవాలని ఇంచార్జ్ స్థానిక సంస్థల అదనపు కలెక్టర్, డిఆర్డీవో సన్యాసయ్య తెలిపారు. సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో భారత ప్రభుత్వ సెంట్రల్ సెక్రటేరియట్ సర్వీసెస్ అసిస్టెంట్ సెక్షన్ అధికారులకు ఫౌండేషన్ శిక్షణ కార్యక్రమంపై అదనపు కలెక్టర్ అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా మదనపు కలెక్టర్ మాట్లాడుతూ, గ్రామ పంచాయతీ, మండల పరిషత్, పోలీస్ స్టేషన్, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు, ఉపాధి హామీ పనులు, మహిళా స్వయం సహాయక సంఘాల, రైతు సహకార సంఘాల, దారిద్ర్య రేఖకు దిగువ నున్న కుటుంబాల కార్యకలాపాలపై క్షేత్ర స్థాయిలో స్టడీ కోసం షెడ్యూల్ రూపొందించినట్లు ఆయన అన్నారు. అసిస్టెంట్ సెక్షన్ అధికారులు5 గురు చొప్పున 5 బృందాలుగా చేసి, గ్రామాలను ఎంపిక చేసి, అధ్యయన ప్రయోజనం కోసం బృందాలను గ్రామాలకు పంపడం జరుగుతుందని ఆయన తెలిపారు. గ్రామాల క్షేత్ర అధ్యయనాన్ని సద్వినియోగం చేసుకొని, ప్రజల స్థితిగతులను మెరుగుపరిచే చర్యలు అధికారులు తీసుకోవాలని అదనపు కలెక్టర్ అన్నారు.ఈ కార్యక్రమంలో జెడ్పి సిఇఓ ఎస్. వినోద్, ఎంసీఆర్హెచ్ఆర్డీ జిల్లా ట్రైనింగ్ నోడల్ అధికారి ఆనంద్ కుమార్, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## ప్రజలకు ఇబ్బందులు కలిగించే ఆకతాయిల పట్ల కఠినంగా వ్యవహరించాలి

**-జిల్లా ఎస్పీ రోహిత్ రాజు**



**తరంగాలు /భద్రాద్రి ప్రతినిధి /** ఈ రోజు జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ఐపీఎస్ కొత్తగూడెం టూ టౌన్ పోలీస్ స్టేషన్ ను సందర్శించారు.ఈ సందర్భంగా పోలీస్ స్టేషన్లో నమోదైన పలు కేసులు వివరాలను అడిగి తెలుసుకున్నారు.పోలీస్ స్టేషన్ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని అధికారులకు సూచించారు.పోలీస్ స్టేషన్ పరిధిలోని రౌడీషీటర్ల కదలికలపై ఎప్పటికప్పుడు నిఘా ఏర్పాటు చేయాలని తెలిపారు.సామాన్య ప్రజానికానికి ఇబ్బందులు కలిగే విధంగా ప్రవర్తించే ఆకతాయిల పట్ల కఠినంగా వ్యవహరించాలని సూచించారు.నిత్యం డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు నిర్వహిస్తూ మద్యం సేవించి వాహనాలను నడిపే వాహనదారులపై చర్యలు తీసుకోవాలని తెలిపారు.బ్లూ కోల్ట్స్,పెట్రోలింగ్ వాహనాలతో నిత్యం రోడ్లపై తిరుగుతూ ప్రజలకు అందుబాటులో ఉండాలని సూచించారు.అనంతరం సిబ్బంది సమస్యలు తెలుసుకుని వాటి పరిష్కారానికి కృషి చేస్తామని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో కొత్తగూడెం డిఎస్పీ రెహమాన్,టూటౌన్ సీఐ రమేష్ మరియు సిబ్బంది పాల్గొన్నారు.

# నారి శక్తి అవార్డు గ్రహీత, జర్నలిస్ట్ చంద్రకళా రెడ్డికి సన్మాన సభను విజయవంతం చేయండి

**-టీ జే యూ మండల అధ్యక్షులు గడ్డం నాగరాజు**



**తరంగాలు ,ఆలేరు ఆర్సీ :** యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు(ఎం) మండల కేంద్రంలోని టీ జే యూ కార్యాలయంలో తెలంగాణ జర్నలిస్ట్ యూనియన్ మండల అధ్యక్షులు గడ్డం నాగరాజు విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ స్వచ్ఛంద సేవకురాలు, శశిధర్ రెడ్డి ఫౌండేషన్ చైర్మన్, జర్నలిస్టు, తెలంగాణా జర్నలిస్ట్ యూనియన్ జిల్లా మహిళ విభాగం ప్రధాన కార్యదర్శి,కంది చంద్రకళ వెంకట్ రాంరెడ్డి అందించిన సేవలను గుర్తించి జి సి ఎస్ వల్లూరి ఫౌండేషన్, ప్రగతి ఫౌండేషన్ ఆధ్వర్యంలో నారి శక్తి పురస్కారం 2024 అవార్డును హైదరాబాద్ లో ప్రధానం చేశారు.జర్నలిస్టు యూనియన్ యాదాద్రి భువనగిరి జిల్లా అధ్యక్షుడు మొహమ్మద్ షానూర్ బాబా ఆధ్వర్యంలో జులై 31 తారీఖున, వేదిక : ఎస్వి కాన్ఫరెన్స్ హాల్ భువనగిరిలో ఉదయం 11గం సన్మాన సభను ఏర్పాటు చేస్తున్నట్లు ఆ సన్మాన సభకు జర్నలిస్టులు పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో టీ జే యూ మండల గౌరవ అధ్యక్షులు నోముల రవీందర్ రెడ్డి , టీ జే యూ మండల గౌరవ సలహా దారులు గుర్రాల నాగరాజు , టీ జే యూ మండల ఉపాధ్యక్షులు షేక్ అజీజ్ , టీ జే యూ మండల ప్రధాన కార్యదర్శి గుర్రం మల్లేష్ నేత, టీ జే యూ మండల అధికార ప్రతినిధి పొన్నగాని సతీష్ గౌడ్ , టీ జే యూ మండల కోశాధికారి కట్టెకోల రమేష్ గౌడ్, టీ జే యూ మండల సహాయ కార్యదర్శి పానుగంటి బాల గంగాధర్ శర్మ ,టీ జే యూ మహిళా విభాగం మండల కన్వీనర్ దంతూరి సుమలత శ్రీశైలం గౌడ్ , టీ జే యూ మండల కార్యవర్గ సభ్యులు గుర్రం సురేష్ నేత ,నోముల మల్లేష్ గౌడ్ , మాతంగి శివ తదితరులు పాల్గొన్నారు .

# ఎస్ఎఫ్ఐ అధ్యక్ష్య,కార్యదర్శి పై పెట్టిన అక్రమ కేసులు ఎత్తివేయాలి

**-అధికార పార్టీ కార్యకర్తలుగా పోలీసులు వ్యవహరిస్తున్నారు**
**-మండల కమిటీ ఆధ్వర్యంలో ప్రభుత్వ దిష్టి బొమ్మ దహనం**



**తరంగాలు ప్రతినిధి/** జఫర్గడ్: తెలంగాణ రాష్ట్ర బడ్జెట్లో విద్యారంగానికి ప్రభుత్వం నిధులు తగ్గించింది. ఈ నిధులు తగ్గించడాని నిరసనగా ఎస్ఎఫ్ఐ రాష్ట్ర వ్యాప్తంగా నిరసనలు పిలుపు ఇచ్చింది. ఈ సందర్భంగా విద్యార్థులు జనగామ జిల్లా కేంద్రంలో బడ్జెట్ ప్రతులను దగ్ధం చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం నిధులు కేటాయించినవి సరిపోవని నినదించారు. విద్యార్థులు ఎకతాటిపై బడ్జెట్ కేటాయింపులు చేయాలని ఆందోళనలలో పాల్గొంటే స్థానిక కాంగ్రెస్ పార్టీ నాయకులు ఎస్ ఐ శ్వేత పై ఒత్తిడి తెచ్చి ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు సందీప్ జిల్లా కార్యదర్శి ధర్మభిక్షం పై అక్రమ కేసులు బనాయించారు. విద్యార్థుల న్యాయమైన డిమాండ్ పై నిరసన తెలుపుతూ ఉంటే సమస్య పరిష్కారం చూపాలి కానీ కేసులు నమోదు చేస్తూ బెదిరింపులకు పాల్పడటం ప్రజా పాలన అవుతుందా అని ప్రశ్నించారు.ఈ అక్రమ కేసులు తక్షణమే బేషరతుగా ఎత్తివేయాలని ఎస్ఎఫ్ఐ జాఫర్ ఘడ్ మండల కమిటీ డిమాండ్ చేస్తూ ప్రభుత్వ దిష్టి బొమ్మ దహనం చేశారు.ఈ కార్యక్రమంలో ఎస్ యఫ్ ఐ జిల్లా సహాయ కార్యదర్శి యకన్న రాథోడ్ పాల్గొని మాట్లాడుతూ రాష్ట్ర బడ్జెట్లో నిధులు విద్యారంగానికి తక్కువ కేటాయింపులు చేశారు. కాంగ్రెస్ పార్టీ తన మేనిఫెస్టోలో 15శాతం నిధులు తాము విద్యారంగానికి కేటాయిస్తామని చెప్పారు. కానీ ఆచరణలో 7.3శాతం మాత్రమే కేటాయించారు. యూనివర్శిటీలకు, గురుకులాలకు నిధులు అత్యంత తక్కువ నిధులు కేటాయించారు. ఫీజు రీయంబర్స్ ,స్కాలర్ షిప్స్ నిధులు లేవు. వీటిని అడిగితే కేసులు పెడతారా.! అని ప్రశ్నించారు. ఎస్ఎఫ్ఐ రాష్ట్ర పిలుపు కంటే ముందురోజు కేంద్ర బడ్జెట్లో అన్యాయం జరిగిందని కాంగ్రెస్ పార్టీ ఆందోళన చేశారు. మరి వారిపై కేసులు బనాయించారా? అని అన్నారు. కుట్ర పూరితంగా విద్యార్థి నాయకులపై పెట్టిన కేసులు ఎత్తివేయాలి. ప్రజపాలన అంటూ ప్రశ్నించే వారిపై నిర్బంధాన్ని విడనాడాలని ఎస్ఎఫ్ఐ కోరుతుంది.పోలీసులు అధికార పార్టీ ఆదేశాలు అమలు చేయడం దుర్మార్గపు చర్య బేషరతుగా కేసులు ఎత్తివేయకుంటే రాష్ట్ర వ్యాప్తంగా ఆందోళనలు చేస్తామని హెచ్చరించారు.ఉన్నత అధికారులు వెంటనే స్పందించి ఎస్ ఐ శ్వేతా పై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు అదే విధంగా అక్రమ కేసులు ఎత్తివేయాలని డిమాండ్ చేశారు సమస్య పరిష్కారం చూపక పోతే జిల్లా ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఎస్ యఫ్ ఐ జిల్లా నాయకులు అర్జున్ , శ్రీకాంత్, ఇందు, ఆర్య, ఇశ్వర్, అజయ్ తదితరులు పాల్గొన్నారు.

## బాధిత కుటుంబాలకు టెస్కాబ్ చైర్మన్ మార్నేని పరామర్శ





**తరంగాలు ప్రతినిధి/వర్ధన్నపేట:**
ఐనవోలు మండల కేంద్రానికి చెందిన టీడీపీ పార్టీ సీనియర్ నాయకులు పల్లకొండ చిన్న మల్లయ్య అనారోగ్యంతో మృతి చెందాడు.విషయం తెలుసుకున్న తెలంగాణ రాష్ట్ర కో ఆపరేటివ్ అపెక్స్ బ్యాంక్ చైర్మన్ మార్నేనీ రవీందర్ రావు వారి పార్థివ దేహానికి పూలమాలవేసి నివాళులర్పించారు. అనంతరం బాధిత కుటుంబాన్ని పరామర్శించారు.అదే గ్రామానికి చెందిన మహమ్మద్ గౌస్ పాషా కుమారుడు ఇటీవల అనారోగ్యంతో మృతి చెందగా వారి కుటుంబాన్ని మరియు పల్లకొండ సమ్మయ్య అనారోగ్యంతో బాధపడుతు వుండగా వారిని పరామర్శించారు. వీరి వెంట స్థానిక ప్రజా ప్రతినిధులు, నాయకులు కార్యకర్తలు తదితరులు ఉన్నారు.

## బదిలీపై వెళ్తున్న హెచ్ఈఓ ను సన్మానించిన టెస్కాబ్ చైర్మన్



**తరంగాలు ప్రతినిధి/వర్ధన్నపేట:**
ఐనవోలు మండల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆసుపత్రిలో ఆరోగ్య విస్తరణ అధికారిగా ( హెచ్ ఈ ఓ) గా విధులు నిర్వహించి బదిలీ పై వెళ్తున్న రాజేంద్ర ప్రసాద్ ని తెలంగాణా రాష్ట్ర కో ఆపరేటివ్ అపెక్స్ బ్యాంక్ చైర్మన్ మార్నేని రవీందర్ రావు శాలువాతో సన్మానించి,వీడ్కోలు పలికారు.ఈ కార్యక్రమంలో డిప్యూటీ డిఎంహెచ్ఓ గోపాల్ రావు తదితరులు పాల్గొన్నారు.

# డయల్ 100 కాల్స్ కి తక్షణమే స్పందించాలి






**-శాంతిభద్రతల పరిరక్షణేణే ద్యేయంగా ప్రతీ ఒక్కరూ పని చేయాలి**
**-పెండింగ్ కేసులు త్వరితగతిన పూర్తి చేయాలి**
**-సైబర్ మోసాల పై ప్రజలకు అవగాహన కల్పించాలి**
**-ఇన్వెస్టిగేషన్ పూర్తి ఆధారాలతో పారదర్శకతతో చేసి -నేరస్తులకు శిక్ష పడే విధంగా పనిచేయాలి.**
**-జిల్లా ఎస్పీ సుధీర్ రాంనాథ్ కేకన్,ఐపిఎస్.**

**తరంగాలు/ మహబూబాబాద్:**
డయల్ 100 కాల్స్ కు తక్షణమే స్పందించి, వెంటనే సంఘటనా స్థలానికి చేరుకుని సమస్య పరిష్కరించాలని మహబూబాబాద్ జిల్లా ఎస్పీ సుధీర్ రాంనాథ్ కేకన్,ఐపిఎస్. అన్నారు. సోమవారం మహబూబాబాద్ జిల్లా పరిధి పోలీస్ అధికారులతో మహబూబాబాద్ జిల్లా ఎస్పీ సుధీర్ రాంనాథ్ కేకన్ ఐపీస్ యు ఐ కేసులు, గ్రేవ్ యుఐ లాంగ్ పెండింగ్లో కేసుల పరిష్కారం, ఎస్సీ,ఎస్టీ యు ఐ కేసులు, ఉమెన్ ఎగైనెస్ట్ కేసులు, పోకసో కేసుల పరిష్కారం, గుడుంబా,ఎన్ డి పి ఎస్, యాక్ట్ కేసుల, ఎన్ హెచ్ ఆర్ సి, ఎస్ హెచ్ ఆర్ సి మరియు సైబర్ క్రైమ్, షీ టీమ్స్, అంశాలపై సమీక్షా సమావేశం నిర్వహించడం జరిగింది.ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ..... అండర్ ఇన్వెస్టిగేషన్లో ఉన్న కేసులను త్వరగా డిస్పోజల్ చేయాలన్నారు. పోక్సో, ఎస్సీ, ఎస్టీ గ్రేవ్ కేసుల్లో త్వరితగతిన ఇన్వెస్టిగేషన్ పూర్తి చేసి కోర్టులో ఛార్జ్ షీట్ దాఖలు చేయాలన్నారు. ప్రతి కేసులో క్వాలిటీ ఇన్వెస్టిగేషన్ ఉండడంతో పాటు పూర్తి పారదర్శకంగా కేసును ఇన్వెస్టిగేషన్ చేయాలన్నారు. ప్రతి సిడి ఫైల్ ను, అందులో ఉన్న డాక్యుమెంట్స్ ను పరిశీలించి కోర్టులో చార్జిషీట్ దాఖలు చేయాలని, పెండింగ్ ఉన్న సిసి నెంబర్లు తీసుకోవాలన్నారు. ప్రతి ఫైల్ లో ప్లాన్ ఆఫ్ యాక్షన్ ప్రకారం సిడి ఫైల్ పొందుపరచాలని, నేర చేదన కంటే, నేర నివారణ చాలా ముఖ్యమని తెలిపారు. శాంతిభద్రతల సంరక్షణలో అలసత్వానికి తావివ్వొద్దని, పోలీస్ స్టేషన్ లలో బాధితులు ఇచ్చే ఫిర్యాదుల ఆధారంగా ఎంక్వైరీ చేసి చట్ట పరిధిలో వెంటనే కేసులు నమోదు చేసి వెంటనే సమస్య పరిష్కరించి బాధితులకు న్యాయం చేయాలి. ప్రజలతో మర్యాద పూర్వకంగా వ్యవహరించాలని ఎస్పీ సుధీర్ రాంనాథ్ కేకన్ ఐపీస్ అధికారులకు సూచించారు. ప్రతి నేరస్థునికి శిక్ష పడేలా కేసులను పక్కా ఆధారాలతో నమోదు చేయాలని సూచించారు. విచారణ వెంటనే పూర్తి చేసి కోర్ట్ లో ఛార్జ్ షీట్ దాఖాలు చేయాలనీ విచారణలో 'పారదర్శకత పాటించాలన్నారు. ఎస్సీ, ఎస్టీ, మహిళలకు సంబంధించిన కేసులను త్వరితగతికన పరిష్కరించాలి. నేరాల నియంత్రణకు విసబుల్ పోలీసింగ్, నిరంతర పెట్రోలింగ్ తో పాటు సాంకేతిక వ్యవస్థ కూడా ఉపయోగించుకోవాలి అన్నారు. డ్రంక్ అండ్ డ్రైవ్ తో పాటు డ్రగ్స్ డ్రైవ్స్ కూడా నిర్వహించాలి. పెట్రోలింగ్ వాహనాలతో సిబ్బంది నేరం జరిగిన వెంటనే స్పందించాలని సూచించారు. నేర చరిత్ర ఉన్న కేడిలు, డీసీలు, సస్పెక్ట్ షీట్లు ఉన్నవారి ఇళ్లను తనిఖీ చేయాలని, పోలీస్ స్టేషన్ లలో ఫంక్షనల్ వర్టికల్ ప్రక్రియను సక్రమంగా నిర్వహించాలన్నారు. ప్రతి వారం కోర్టు డ్యూటీ అధికారులతో సమావేశం నిర్వహించాలన్నారు. ప్రతి పోలీసు స్టేషన్ పరిధిలో ముఖ్యమైన ప్రాంతాల్లో సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలన్నారు. రోడ్డు ప్రమాదాల ఎక్కువగా జరిగే ప్రాంతాలను గుర్తించి వాటి నివారణకు చర్యలు తీసుకోవాలన్నారు. పోలీస్ స్టేషన్ నుండి రోజు ఎన్ని బ్లూ కోల్ట్స్, పెట్రో కార్స్ విధులు నిర్వహిస్తున్నాయని, పోలీస్ స్టేషన్ పరిధిలో ఎక్కడెక్కడ ఎన్ని బిట్స్ నడుస్తున్నాయని తెలుసుకొని ప్రాపర్ గా పెట్రోలింగ్ నిర్వహిస్తూ దొంగతనాలు జరగకుండా చూసుకోవాలని ఆదేశించారు. , బ్లూకోల్ట్స్, పెట్రోల్ కార్ నిరంతరం 24x7 గస్తీ నిర్వహించాలని సూచించారు. ప్రజలకు ఎల్లపుడు అందుబాటులో వుంటూ ప్రజల సమస్యలను తీర్చాలని, ప్రజా ఫిర్యాదులలో ఎటువంటి జాప్యం చేయకుండా తక్షణమే స్పందించాలని సూచించారు. సిబ్బంది, అధికారులు అందరూ విధులు సక్రమంగా నిర్వహించడం ద్వారానే శాంతిభద్రతలు అదుపులో ఉంటాయని సూచించారు. వాహనాలు కండిషన్ లో ఉంచుకోవాలని అన్నారు. వాహనాలు ఇన్స్పెక్షన్ నిర్వహించారు. భూ, సివిల్ కేసుల్లో ఎస్ఓపి ప్రకారం పాందర్శకంగా విచారణ చేపట్టాలన్నారు. గంజాయి, డ్రగ్స్ నియంత్రణకు పోలీస్, ఇతర శాఖల అధికారుల సమన్వయంతో పనిచేయాలి. పోలీస్ స్టేషన్ల పరిధిలో గంజాయితో పాటు ఇతర మత్తు పదార్థాల విక్రయాలతో పాటు రవాణాకు పాల్పడుతున్న వారిపై నజరు పెట్టాలని, ముఖ్యంగా గంజాయితో పాటు నిషేధిత పొగాకు ఉత్పత్తులను అమ్మకాలకు పాల్పడే వారిపై కఠినంగా వ్యవహరించడంతో పాటు వారిపై పీడీ యాక్ట్ క్రింద నమోదు చేయాలని మహబూబాబాద్ జిల్లా ఎస్పీ అధికారులకు సూచించారు.

# కార్పొరేట్ శక్తుల తొత్తూగా కేంద్ర బడ్జెట్

**-ఉద్యోగస్తులు ఆర్ యస్ యస్ లో పని చేయవచ్చు అని కేంద్రం ప్రకటన దేశ లౌకిక స్పూర్తికి గొడ్డలి పెట్టు**
**మైనారిటీ తో కూడా దేశ భవిష్యత్తును దెబ్బ తీస్తున్న మనువాదులు**
**-ఆర్ యస్ యస్,బిజెపి కొట్లాట నాటకం,ప్రజల్లో గందరగోళం సృష్టించే ఎత్తుగడ**
**-దేశం లో మనువాద ఫాసిస్టు ప్రమాదం తగ్గలేదు**
**-యంసీపీఐ(యు) పోలిట్ బ్యూరో సభ్యులు వల్లేపు ఉపేందర్ రెడ్డి**



**తరంగాలు ప్రతినిధి, వర్ధన్నపేట**
వర్ధన్నపేట వరంగల్బీవరంగల్ అండర్ బ్రిడ్జి ఓంకర్ భవన్ లో జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కామ్రేడ్ గడ్డం నాగార్జున అధ్యక్షతన యంసిపిఐ(యు) హన్మకొండ జిల్లా కమిటీ సమావేశం జరిగింది.ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన యంసిపిఐ (యు) పొలిట్ బ్యూరో సభ్యులు కామ్రేడ్ వల్లేపు ఉపేందర్ రెడ్డి హాజరై మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం పార్లమెంట్లో ప్రవేశపెట్టిన బడ్జెట్ అన్ని రాష్ట్రాలకు సమానమైన పద్దతుల్లో ఆయా రాష్ట్రాల ఆదాయం ప్రాతిపదికన నిధులు కెటాయించలేదని, బిజెపి పాలిత , బిజెపి కి మద్దతు ఇస్తున్న రాష్ట్రాలకు అదిక నిధులు కెటాయించి, బిజెపి పాలన లేని రాష్ట్రాలకు అరకొర నిధులు కెటాయించటం కేంద్ర బిజెపి పాలనలో పక్షపాత, సాచివేత, రాష్ట్రాల హక్కులను, రాజ్యాంగ స్ఫూర్తిని పూర్తిగా దెబ్బకొట్టడమే అని అన్నారు. బడ్జెట్ లో అన్ని వర్గాలకు సమాన నిష్పత్తిలో కెటాయింపులు జరుగలేదని డెబ్బై శాతం ఉన్న వ్యవసాయ రంగానికి బడ్జెట్ లో 40శాతం నిధులు కెటాయించాలసి ఉండగా 1.52 లక్షల కోట్లను కెటాయించటం, విద్యారంగానికి బడ్జెట్లో 30శాతం బడ్జెట్ కెటాయించాలసి ఉండగా కేవలం 1.48 లక్షల కోట్లు కెటాయించటం సబబు కాదని అన్నారు.ఈ బడ్జెట్ నోట్లో బెల్లం పెట్టి కంట్లో కారం కొట్టిన చందంగా ఉందని,ఇది పెట్టుబడిదారీ, కార్పోరేట్ వర్గాల ప్రయోజనం కోసం ఈ బడ్జెట్ కెటాయింపులు ఉన్నాయని,ప్రజలు ఎక్కడికి అక్కడ ప్రజా ఆందోళనలు చేయాలని పిలుపునిచ్చారు.బిజెపి కేంద్రంలో విడుదల చేసిన జీవో ప్రభుత్వ ఉద్యోగస్తులు ఆర్ యస్ యస్ లో పని చేయవచ్చునని జీవో విడుదల చేయడం అప్రజాస్వామిక చర్య అనిఅన్నారం రాజ్యాంగ స్ఫూర్తికి పూర్తి భిన్నం ఐన చర్య అని ఇది అనేక త్యాగాలు చేసి నిర్మించు కొన్న లౌకికవాదం, ఫెడరల్ స్ఫూర్తికి పూర్తి విరుద్ధం అని తక్షణమే జీవో ను రద్దు చేయాలని అన్నారు.ఈ సమావేశంలో యంసిపిఐ(యు) కేంద్ర కమిటీ సభ్యులు కామ్రేడ్ గోనె కుమారస్వామి మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం పార్లమెంటు లో ప్రవేశ పెట్టిన బడ్జెట్ లో తెలంగాణ రాష్ట్రానికి పూర్తిగా అన్యాయం చేసింది అని బడ్జెట్ లో బయ్యారం స్టీల్ ప్లాంట్, కాజిపేట రైల్వే కోచ్ ఫ్యాక్టరీ, పాలమూరు - రంగారెడ్డి ప్రాజెక్టు కు జాతీయ హోదా కల్పించలేక పోవటం, జాతీయ రహదారులపై నిర్లక్ష్యం వహించటం, ఇంకా రాష్ట్ర విభజన హామీలను విస్మరించి కేంద్ర ప్రభుత్వం సవితి తల్లి ప్రేమ వ్యక్తం చేయటం జరిగింది అని రాష్ట్ర అభివృద్ధి చేస్తాం అని ఫోజులు పెట్టి పార్లమెంటు కు తెలంగాణ నుంచి గెలిచిన 8 మంది పార్లమెంటు సభ్యులు ఏమి చేస్తున్నారని, ఎందుకు పార్లమెంటు లో ఉండటం వెంటనే రాజినామా చేయాలని ఈ సమావేశం ద్వారా డిమాండ్ చేశారు.ఈ జిల్లా కమిటీ సమావేశంలో హన్మకొండ జిల్లా కార్యదర్శిఎన్ రెడ్డి హంస రెడ్డి, సహాయ కార్యదర్శి నీల రవీందర్, జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు మాస్ సావిత్రి,కర్ర రాజిరెడ్డి జిల్లా కమిటీ సభ్యులు మొగిలి శ్రీనివాసరావు, కూతురు ఇంద్రా రెడ్డి, యం డి ఉస్మాన్, కుసం బుచ్చయ్య, వక్కాల కిషన్, దామరకొండ రమేష్, రాజేశ్వర రావు , ప్రభాకర్ మంద భద్రయ్య రవీందర్, బాపు రావు పాల్గొన్నారు.

## సైదాంతిక రాజకీయ శిక్షణ తరగతులను జయప్రదం చేయండి

**-సిపిఐ జిల్లా కార్యదర్శి మేకల రవి**



**తరంగాలు ప్రతినిధి/వరంగల్:**
నేడు, రేపు జరగబోయే సైదాంతిక రాజకీయ శిక్షణ తరగతులను జయప్రదం చేయాలని సిపిఐ జిల్లా కార్యదర్శి మేకల రవి పిలుపునిచ్చారు. సోమవారం సిపిఐ జిల్లా కార్యాలయం తమర భవన్లో సోమవారం విలేకరుల సమావేశం జరిగింది.ఈ సమావేశంలో ముఖ్య అతిథిగా సిపిఐ జిల్లా కార్యదర్శి మేకల రవి పాల్గొని మాట్లాడుతూ ఖిలా వరంగల్ మండల సమితి ఆధ్వర్యంలో హంటర్ రోడ్డులోనే పి ఆర్ ఆర్ కన్వెన్షన్ హాల్లో ఈ నెల 30 ,31 రెండు రోజులపాటు సైద్ధాంతిక రాజకీయ శిక్షణ తరగతులు జరుగుతున్నాయని ఈ శిక్షణ తరగతులకు ముఖ్య అతిథులుగా జాతీయ కార్యవర్గ సభ్యులు కామ్రేడ్ చాడా వెంకటరెడ్డి, రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు తక్కలపల్లి శ్రీనివాస్ రావు హాజరుకానున్నారని, ఈ శిక్షణ తరగతులలో 200 మంది సిపిఐ ప్రతినిధులు పాల్గొంటారని తెలిపారు.ఈ శిక్షణ తరగతులలో సమకాలిన రాజకీయ పరిస్థితులపై సమాజంలో పేరిగి పోతున్న మతోన్మాదంపై, లౌకికవాదంపై, మార్క్సిజం అంటే ఏమిటి అనే అంశాలపై లోతైన శిక్షణ తరగతులు ఉంటాయని అన్నారు.ఈనాడు సమాజంలో జరుగుతున్న దుష్పరిణామాల పైన వక్తలు మాట్లాడతారని రానున్న కాలంలో ఈ సమాజ మార్పు కోసం మతోన్మాదం పై ఎలా పోరాడాలో అదేవిధంగా సమ సమాజ స్థాపన కోసం కమ్యూనిస్టు పార్టీ కార్యకర్త చేయాల్సిన పోరాటాలు పేద, బడుగు,బలహీన వర్గాల అభివృద్ధి కోసం చేయాల్సిన పోరాటాలు చర్చకు వస్తాయని అన్నారు.రానున్న కాలంలో ప్రజా సమస్యల కోసం కమ్యూనిస్టు కార్యకర్తలను తీర్చిదిద్దే విధంగా ఈ శిక్షణ తరగతులు ఉంటాయని అన్నారు. ఈ కార్యక్రమంలో ఖిలా వరంగల్ మండల కార్యదర్శి దండు లక్ష్మణ్, సహాయ కార్యదర్శి ఓర్సు రాజు, కార్యవర్గ సభ్యులు ఎండి అక్బర్ పాషా, కౌన్సిల్ సభ్యులు ఎండి యాకోబ్, రాజేందర్ ,తదితరులు పాల్గొన్నారు

# బాధితుడికి జంగా రాఘవరెడ్డి పరామర్శ



**తరంగాలు ప్రతినిధి/హన్మకొండ:**
వరంగల్ పశ్చిమ నియోజకవర్గం 47వ డివిజన్ కు చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ మహిళా నాయకురాలు అర్చన కుమారుడు రోహిణి హాస్పటల్ లో చికిత్స పొందుతున్నాడు. విషయం తెలుసుకున్న తెలంగాణ స్టేట్ ఆయిల్ పెడ్ కార్పొరేషన్ చైర్మన్ జంగా రాఘవ రెడ్డి రోహిణి హాస్పిటల్ కి వెళ్లి అర్చన కుమారుడి పరామర్శించి,ఆరోగ్య పరిస్థితిని తెలుసుకొని మెరుగైన వైద్యం అందించాలని డాక్టర్లకు సూచించారు.ఈ కార్యక్రమంలో 47వ డివిజన్ కాంటెస్ట్ కార్పొరేటర్ సందేల విజయ్ కుమార్, కాసర్ల నాగేష్, గంగుల రాజిరెడ్డి, సత్యవరం మధుకర్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ మహిళా నాయకురాలు మద్దెల శోభారాణి ,కృపవంశీ, తదితరులు పాల్గొన్నారు.

# వినియోగదారుని పేరు బి ఆర్ ఎస్,తండ్రి పేరు బి ఆర్ ఎస్ తో అనుమతులు

-పార్క్ స్థలంలో సుప్రీం కోర్టు ఆదేశాలను పక్కన బెట్టి మరి నిర్మాణాలు
-రాష్ట్ర వ్యాప్తంగా బి ఆర్ ఎస్ పార్టీ కార్యాలయలపై విచారణ జరపాలి
-గత ప్రభుత్వం తీసుకుని వచ్చిన జీవో కారణంగా ప్రజలకు ఇబ్బందులు
-అప్పటి జీవో కారణంగా 25 సార్లు అపరాధ రుసుము
-ఆదరణ,న్యాయం లేక
-దిక్కుతోచని స్థితిలో నగర వాసులు
-సత్వరమే ప్రభుత్వం ప్రత్యామ్నాయ నిర్ణయం తీసుకోవాలి




**తరంగాలు హైదారాబాద్/ హన్మకొండ ప్రతినిధి**

5వ రోజు అసెంబ్లీలో రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన 2024-25బడ్జెట్ సమావేశంలో మాట్లాడిన వరంగల్ పశ్చిమ నియోజకవర్గ శాసన సభ్యులు నాయిని రాజేందర్ రెడ్డి మున్సిపల్,స్మార్ట్ సిటీ,దేవాలయ అభివృద్ధి,సమీకృత మార్కెట్,వైకుంఠ దామాలకు నిధులు కేటాయించడం పట్ల సభ ద్వారా ధన్యవాదాలు తెలిపారు.అసెంబ్లీలో ఎమ్మెల్యే మాట్లాడుతూ...గతంలో కెటించిన నిధులతో 47 శాతం ఖర్చు చేయకుండ ఉన్న స్థితులలో ఈ సారి అదనంగా నిధులు కేటాయించడం చాలా శుభ పరిణామం అని,రామగుండం మున్సిపల్ కార్పొరేషన్ కి రూ.50కోట్లు,ఖమ్మం మున్సిపల్ కి రూ.30 కోట్లు,వరంగల్ స్మార్ట్ సిటీకి రూ.180కోట్లు,కరీంనగర్ స్మార్ట్ సిటీ కి రూ.100కోట్లు,సమీకృత మార్కెట్ ల అభివృద్ధి కోసం రూ.100కోట్లు రాష్ట్రంలో ఉన్న దేవాలయాల అభివృద్ధి కోసం 100కోట్లు వైకుంఠ దామాలకు రూ.75కోట్లు,పరిపాలక సంఘాల రూపకల్పనకు రూ.114కోట్లు హైదరాబాద్ అభివృద్ధి కోసం బడ్జెట్ లో 10000కోట్లు కేటాయించడం చాలా సంతోషకారమని అన్నారు.గతంలో ప్రజలు ఎదుర్కున్న ఇబ్బందులను మన ప్రజా ప్రభుత్వ హయాంలో సరిచేయాల్సిన బాధ్యత మన పై ఉందని సభకి మనవి చేశారు.పట్టణ నగరాల్లో మరి ముఖ్యంగా వరంగల్ మహా నగరంలో సగటు మానవుని కలల సౌధమైన ఇళ్ల నిర్మాణంలో గత ప్రభుత్వం తీసుకుని వచ్చిన జీవో కారణం చేత చాలా మంది ప్రజలు ఇబ్బందులు పడుతున్నారన్నారు.అప్పటి జీవో కారణంగా ఇప్పటికి కూడా 25 సార్లు అపరాధ రుసుములు కట్టే పరిస్థితి నెలకొంది దానివలన వారు ఎటువంటి ఆదరణ,న్యాయం లేక దిక్కుతోచని స్థితిలో నగర వాసులు ఉన్నారు.అటువంటి కుటుంబాలకు ప్రభుత్వం ఒకే దఫా రుసుములు చెల్లించడమా లేక ప్రత్యామ్నాయ మార్గాలు ఏమైనా ఉంటే ప్రభుత్వం సత్వర నిర్ణయాలు తీసుకోవాలని కోరారు.కార్పొరేషన్ పరిధిలో జీతాలు ఇవ్వడానికి,సానిటైజేషన్,వాహనాల మరమ్మత్తులకు కూడా నిధులు లేని స్థితిలో ఉన్నాము.గత ప్రభుత్వ హయాంలో టాక్స్ లను ఆన్లైన్ ద్వారా చెల్లించడం చేత నేరుగా హైదరాబాద్ లో జమ చేస్తే హైదరాబాద్ కేంద్రంగా నామమాత్రంగా నిధులు తిరిగి కార్పొరేషన లకు కేటాయించడం వలన లాభాల బాటలో ఉన్న చాలా కార్పొరేషన్ లు ఈ రోజు నష్టాల బాటలో ఉన్నాయన్నారు.గడిచిన పదేళ్ల కాలంలో ఎందరో నాయకులు వరంగల్ రావడం రాష్ట్రంలో అతిపెద్ద రెండో నగరం అని ప్రగల్బాలు పలికి పోయారే తప్ప ఏ రోజు కూడా ఒక్క రూపాయి కెటించిన దాఖలాలు లేవన్నారు.ఇటీవలే కురిసిన అకాల వర్షాలకు అత్యవసర నిధులను విడుదల చేయాలనుకుంటే చాలా ఇబ్బంది పడాల్సి వచ్చింది.వరంగల్ కార్పొరేషన్ పరిధిలో గత పాలకుల పరిపాలన వలన చాలా వరకు నాళాలు, చెరువులు, కుంటలు మునిగిపోతున్నాయన్నారు.ఎమ్మెల్యే అయిన తరువాత ఆర్ టి ఎ ద్వారా కొన్ని విషయాలను సేకరించగా ఎన్నో నిజాలు బయటకు వచ్చాయనీ,చాలా చోట్ల పూర్తి స్థాయి ప్రభుత్వ భూములము కబ్జాలు చేసిన పరిస్థితి ప్రభుత్వం వెంటనే ప్రభుత్వం పరమైన ఆస్తులు కానీ,భూములను కానీ వెంటనే జప్తు చేసుకుంటూ వాటి రక్షణ కోసం ప్రహరీ నిర్మాణాలు చేపట్టాలని కోరారు.ప్రజల చేత ఎన్నుబడిన నాయకులే ప్రజల ప్రభుత్వ ఆస్తులను(భూములను) కబ్జాలు చేయడం చాలా భయానక పరిస్థితి ఇలా గత బి ఆర్ ఎస్ హయాంలో ఒక జీవో తీసుకుని వచ్చి రాష్ట్రంలోని 28జిల్లాకు పార్టీ జిల్లా కార్యాలయాల నిర్మాణం కోసం జీవో (ఆర్ టి ఎ ద్వారా తెలుసుకోవడం జరిగింది) తీసుకున్న రాష్ట్ర ప్రభుత్వం అందులో భాగంగా వరంగల్ కలెక్టర్ ఆనాటి ప్రజా ప్రతినిధులకు ప్రొసీడింగ్స్ ఇచ్చారని,కేటాయించిన భూమి వద్దు అని.మళ్ళీ కలెక్టర్ ని కోరారు.కానీ ఎక్కడ భూమి కేటాయించ ముందే పార్టీ కార్యాలయం నిర్మించారు.ఎటువంటి అనుమతులు లేవు,టాక్స్ లు కట్టడం లేదు.కార్పొరేషన్ నుంచి,కూడా నుంచి,కలెక్టర్ కార్యాలయం నుంచి కావాల్సిన దస్త్రాలను సేకరించిన క్రమంలో పూర్తిగా ప్రభుత్వ పరమైన పార్క్ స్థలం అన్యక్రాంతం చేసి బి ఆర్ ఎస్ పార్టీ కార్యాలయం కట్టారు.నిర్మించిన కార్యాలయానికి విద్యుత్తు సరఫరా ఉన్న క్రమంలో వినియోగదారుని పేరు బి ఆర్ ఎస్ అని తండ్రి పేరు బి ఆర్ ఎస్ అని అనుమతులు తీసుకున్న బి ఆర్ ఎస్ నాయకులు గత తప్పుడు చరిత్రలను మరిచి పునిథులుగా సభలో మాట్లాడటం మా లాంటి నూతన సభ్యులకు సభ ద్వారా వారు నేర్పే మాటలు ఇవేనా...పార్క్ లైన్ స్థలంలో సుప్రీం కోర్టు ఆదేశాలను పక్కన బెట్టి మరి నిర్మాణాలు చేపట్టారు.గతంలో మేము అధికారంలో ఉన్న సమయంలో నేను కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడిగా ఉన్నప్పటికి జిల్లా పార్టీ కార్యాలయ నిర్మాణానికి జీవో ఉంది కదా అని దాదాపు 20సార్లు కలెక్టర్ ని కోరడం జరిగింది.ఎన్ని సార్లు తిరిగిన గజం కూడా ఇవ్వలేదు రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న అన్ని జిల్లా కేంద్రాల్లో ఉన్న బి ఆర్ ఎస్ పార్టీ కార్యాలయలపై పూర్తి స్థాయిలో విచారణ జరపాలని సభ ద్వారా సంబంధిత సభ వ్యవహారాల మంత్రి శ్రీధర్ బాబుని కోరారు.ప్రసంగంలోని ప్రతి అంశాన్ని ప్రత్యక్ష ఆధారాలతో మాట్లాడిన ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి

# గర్ల్స్ హాస్టల్స్ విద్యార్థుల సమస్యలు పరిష్కరించాలి

-కెవిపిఎస్ హనుమకొండ జిల్లా ఉపాధ్యక్షులు దూడపాక రాజేందర్



**తరంగాలు /హన్మకొండ ప్రతినిధి**

కుల వివక్ష వ్యతిరేక పోరాట సంఘం సంక్షేమ హాస్టల్ల సమస్యలపై సర్వేలో భాగంగా ఆదివారం హనుమకొండ బాలసముద్రం లోని ఎస్సీ,బీసీ,ఆనంద నిలయం గర్ల్స్ హాస్టల్ లలో సమస్యలపై సర్వే చేయడం జరిగింది.ఈ సందర్భంగా రాజేందర్ మాట్లాడుతూ...పెరుగుతున్న ధరలకు అనుగుణంగా విద్యార్థులకు మెస్ బిల్ పెంచాలని,సోప్ బిల్లులు పెంచాలని,ప్రతి నెల క్రమం తప్పకుండా సోప్ బిల్లు ఇవ్వాలని, విద్యార్థుల సంఖ్యకు అనుగుణంగా హాస్టల్లో రూములు కట్టించాలని, విద్యార్థులకు సరిపడే విధంగా రుచికరమైన ఆహారం అందించాలని అదేవిధంగా హాస్టల్లోని పలు సమస్యలు ముఖ్యంగా హాస్టల్లో కిటికీలకు దోమల జాలీలు సరిగా లేనందువలన,కొన్ని రూములకు అసలు కిటికీలే లేకుండా ఉండటం వలన విపరీతమైన దోమల వల్ల పిల్లలు అనారోగ్యాలు బారిన పడే పరిస్థితి ఉంది, స్నానాల గదులకు కిటికీలు లేవు,టాయిలెట్స్ దుర్గంధంగా ఉన్నాయి,హాస్టల్లో బెడ్స్ లేవు,నల్లాల ద్వారా నీటి సౌకర్యం లేదు,సాంబారు,చారు నీళ్లు లాగా ఉంటుంది,సన్న బియ్యం సరఫరా చేస్తామన్న ప్రభుత్వం ఆ దిశగా చర్యలు తీసుకోనందువలన కొత్త రకం బియ్యంతో ఉడికి ఉడకకుండా తిని వెళ్లాల్సిన పరిస్థితి ఉంది, పిల్లలకు పోటీ పరీక్షలకు మెటీరియల్ అందించాలి,హాస్టల్లో హెల్త్ డాక్టర్ను వెంటనే నియమించాలి విద్యార్థులకు దుప్పట్లు, బెడ్ షీట్స్ అందించాలి, లేనిచో కెవిపిఎస్ హనుమకొండ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళన పోరాటాలు నిర్వహిస్తామని హెచ్చరించారు. ఈ సర్వే కార్యక్రమంలో కొలగాని జ్యోత్స్న, అడప సుజాత,ఏపూరి శాంతి తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థి వ్యతిరేక విధానాలపై ఉద్యమించండి

-పి డి ఎస్ యు రాష్ట్ర ఉపాధ్యక్షులు బి.నరసింహా రావు




**తరంగాలు/ హన్మకొండ ప్రతినిధి**

కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న విద్యార్థి వ్యతిరేక విధానాలపై విద్యార్థులంతా సంఘటితంగా ఉద్యమించాలని పి.డి.ఎస్.యు. రాష్ట్ర ఉపాధ్యక్షులు బి. నరసింహారావు విద్యార్థులకు పిలుపునిచ్చారు.సోమవారం తొర్రూరు డివిజన్ కేంద్రంలో ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం (పి డి ఎస్ యు) డివిజన్ నిర్మాణ జనరల్ బాడీ సమావేశం నందీశ్వర్ అధ్యక్షుతన జరిగింది.ఈ సందర్భంగా బి. నరసింహారావు మాట్లాడుతూ కేంద్రంలో నరేంద్ర మోడీ, రాష్ట్రంలో రేవంత్ రెడ్డి ప్రభుత్వం విద్యారంగానికి బడ్జెట్ లో తక్కువ నిధులు కేటాయించి విద్యారంగా అభివృద్ధిని పూర్తిగా విస్మరించారని ఆగ్రహం వ్యక్తం చేశారు. పేద విద్యార్థులు చదివే ప్రభుత్వ విద్యాసంస్థలు అనేక సమస్యలతో సతమతమవుతుంటే విద్యార్థులకు నాణ్యమైన విద్య ఎలా లభిస్తుందని ప్రభుత్వాలను ప్రశ్నించారు.? ఇప్పటికైనా ప్రభుత్వ విద్యా సంస్థల్లోని సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం చిత్తశుద్ధితో చొరవ చూపాలని కోరారు. తక్షణమే ప్రభుత్వం స్పందించి పెండింగ్ లో ఉన్న స్కాలర్షిప్, ఫీజు రీయింబర్స్మెంట్, మెస్, కాస్మోటిక్ చార్జీలను విడుదల చేయాలని, ఎస్సీ, ఎస్టీ, బీసీ, ముస్లిం, మైనారిటీ సంక్షేమ హాస్టల్స్, స్టూడెంట్ మేనేజ్మెంట్ హాస్టల్స్, రెసిడెన్షియల్స్ కు సొంత భవనాలు నిర్మించాలని, పెరిగిన ధరల కనుగుణంగా హాస్టల్ విద్యార్థుల మెస్ చార్జీలు నెలకు 2500 రూపాయలకు పెంచాలని డిమాండ్ చేశారు.అనంతరం పి డి ఎస్ యు తొర్రూర్ డివిజన్ నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది.తొర్రూరు డివిజన్ అధ్యక్షులుగా బి. నందీశ్వర్,ప్రధాన కార్యదర్శిగా రామ్ చరణ్,ఉపాధ్యక్షులుగా లోకేష్, సహాయ కార్యదర్శిగా గణేష్, కోశాధికారిగా నరేందర్,సభ్యులుగా వీరన్న, సిద్దు, రవీందర్, డి.సాయి, ఎల్. సుమన్, బి.రవీందర్, సాగర్ తదితరులు ఎన్నికయ్యారు.

# ప్రభుత్వాలు మారిన దళితుల పై దాడులు ఆగవా






-చట్టాలను మార్చటం కాదు కఠినంగా అమలు చెయ్యాలి
-మాలల జేఏసీ చైర్మన్ చెన్నయ్య

**తరంగాలు /రంగారెడ్డి జిల్లా /ప్రతినిధి /**

మాలలపై దాడిని ఖండిస్తున్న మాల మహానాడు జాతీయ అధ్యక్షుడు జి.చెన్నయ్య.రంగారెడ్డి జిల్లా ఫరూక్నగర్ మండలం కమ్మదనం గ్రామము లో చించేటి శివకుమార్ పై దాడి చేసి గాయపరిచిన సంఘటన విషయమై మాల మాహనాడు జాతీయ అధ్యక్షుడు మాల ప్రజా సంఘాల జేఏసీ చైర్మన్ జి.చెన్నయ్య గారు ఆ విలేజ్లో పర్యటించి బాధితులను పరామర్శించి కుటుంబ సభ్యులకు ధైర్యం చెప్పి అంబేద్కర్ విగ్రహం దగ్గర నిరసన వ్యక్తం చేశారు అదేవిధంగా షాద్నగర్ పోలీస్ స్టేషన్ లో పోలీసు అధికారులు కలిసి గాయపరిచిన వారిపై ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేయడం తోపాటు చట్టపరంగా కఠిన చర్యలు తీసుకోవాలని కోరడం జరిగింది దళితుడు మాల కులానికి చెందిన శివ పై బీసీ వర్గాలు దాడి చేసి కులం పేరుతో దూషించి బోనాల పండుగ సందర్భంగా దళితులు పాల్గొనడం ఓర్వలేక కులవృక్ష చూపి తక్కువ కులం వాడని దాడి చేయడం జరిగింది కట్టెల తోటి నెత్తి పగలగొట్టి శరీరంపై గాయపరచడం వలన ఆరేడు కుట్లు పడ్డాయి ఈ సంఘటనని చెన్నయ్య తీవ్రంగా ఖండించారు రాష్ట్రవ్యాప్తంగా దళితులపై దాడులు జరుగుతున్నాయని ఈ సంఘటనలు పునరావృతం కాకుండా రాష్ట్ర ప్రభుత్వం గట్టి చర్యలు తెలుసుకోవాలని కోరడం జరిగింది. ఈ కార్యక్రమంలో మాల ప్రజాసంఘాలు జేఏసీ వర్కింగ్ చైర్మన్ గోపోజు రమేష్, మాల మహానాడు షాద్నగర్ జిల్లా అధ్యక్షుడు మహేష్,షాద్నగర్ మాల మహానాడు నియోజకవర్గ అధ్యక్షుడు వినోద్,షాద్నగర్ మాల మహానాడు ఉపాధ్యక్షుడు సుంకం నరసింహ,విద్యార్థి విభాగం అధ్యక్షుడు మల్లేష్,ఫరూక్నగర్ మాల మహానాడు మండల అధ్యక్షుడు శేఖర్, మరియు మాల మహానాడు నాయకులు శివ,రాఘవేంద్ర ,రాజు,శ్రీకాంత్, అనిల్, శరత్, అంజి, చిన్నయ్య, శ్రీకాంత్, రాజేష్, శేఖర్,అంజి,ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.



## అక్రమణ ల పై అధికారులు చర్యలు చేపట్టాలి

**తరంగాలు/ఖమ్మం జిల్లాప్రతినిధి /**

రమణ గుట్టలో ప్లాట్ల ఆక్రమణ : అక్రమంగా నిర్మాణాలు రెవిన్యూ పోలీసులు జిల్లా కలెక్టర్ లకూ ఫిర్యాదు లభించని న్యాయం : పెరుగుతున్న కబ్జాదారుల ఆగడాలు వ్యవస్థలపై నమ్మకం సడలు తోంది బాధితుల ఆవేదన ప్రభుత్వం రజబ్ అలీ నగర్ లోని రమణ గుట్ట ప్రాంతంలో 2024 లో ఇచ్చిన మా ప్లాట్ల లో కొంతమంది వ్యక్తులు దౌర్జన్యంగా చొరబడి , ఇల్లు కట్టుకోవడానికి నిర్మించిన పిల్లర్లు, బేస్ మటం లను ప్రోక్లైన్ల తో ధ్వంసం చేసి, అక్రమంగా ఇంటి నిర్మాణాలను ప్రారంభించారని బాధితులు వల్ల బోయిన లక్ష్మీ కాంత , ఆడే పు తిరుపమ్మ భర్త వీరయ్య , కొండపల్లి సర్వయ్య పేర్కొన్నారు . సోమవారం ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ ప్రజాసంఘాల ఐక్యవేదిక కార్యాలయంలో బాధితులు మాట్లాడారు. ఈ విషయంపై రెవెన్యూ అధి కారులైన ఎమ్మార్వో ఆర్డీవో , పోలీస్ అధి కారు లైనా సీఐ , పోలీస్ కమిషనర్ తోపాటు జిల్లా కలెక్టర్ సైతం ఫిర్యాదు చేశామని తెలిపారు. ఇప్పటివరకు తమకు న్యాయం జరగలేదని , మరోవైపు తమ ప్లాట్లను కబ్జాలు చేసిన కబ్జా దారుల ఆగడాలు రోజురోజుకు శృతి మించి పోతున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. ఇంతమంది అధికారుల చుట్టూ తిరుగు తున్నపటికి కనుచూపులో న్యాయం జరిగే సూచనలు కనిపించక పోవడంతో తమ బాధను మీడియా ముందు వెళ్లగకు తున్నామని ఆవేదన వ్యక్తం చేశారు. తమ ప్లాట్లు సర్వే నెంబరు 64లో ఉండగా కొంత మంది వ్యక్తులు ఇది 64 సర్వేనెంబర్ కాదు ఇది 60 సర్వే నెంబరు ఇది ప్రైవేటు ల్యాండ్ అంటూ మమ్ము లను బెదిరిస్తూ, మా ప్లాట్లను వారు ఆక్రమించు కున్నారని ఆరోపించారు. టూ టౌన్ పోలీస్ స్టేషన్ లో వీరి పేరు మీద ఫిర్యాదు చేశామని తెలిపారు. పోలీసు రెవెన్యూ అధికారులతో పాటు ఇతర సంబంధిత అధికారులకు కూడా తాము ఫిర్యాదు చేశామని బాధితులు ఆడేపు తిరుప్పమ్మ భర్త వీరయ్య , వల్ల బోయిన లక్ష్మి కాంత, కొండపల్లి సర్వయ్య తెలిపారు. ఇప్పటికైనా జిల్లా ఉన్నతాధికారులు తమ సమస్యపై దృష్టి సారించి , మా ప్లాట్లను మాకు ఇప్పిచంగలరు.

## మానవత్వం చాటుకున్న వత్సవాయి మండలం ఎస్సై అభిమన్య

**తరంగాలు/వత్సవాయి ప్రతినిధి ఎన్టీఆర్ జిల్లా**



వత్సవాయి మండలం, గ్రామం లో ఉప్పర కృష్ణ వయసు 61 సంవత్సరాలు తన జీవనోపాధిలో భాగంగా చెప్పులు కుడుతూ తన కుటుంబాన్ని పోషించుకుంటూ జీవనం కొనసాగిస్తున్నాడు. ఇటీవల కురుస్తున్న అకాల వర్షానికి వర్షపు నీటి వల్ల చెప్పులు కుట్టటానికి తీవ్ర ఇబ్బందిగా ఉందనీ ఈ విషయాన్ని తెలుసుకున్న ఎస్ఐ అభిమన్య మానవతా దృక్పథంతో వెంటనే స్పందించి వాన నీరు ఇబ్బంది పెట్టకుండా కృష్ణ చెప్పులు కుట్టడానికి ఎటువంటి ఆటంకం లేకుండా చిన్న షాపు ఏర్పాటు చేయడం చేశాడు. ఈ సందర్భంగా ఎస్ఐ అభిమన్య మాట్లాడుతూ ప్రార్థించే పెదవుల కన్నా సాయం చేసే చేతులు మిన్న అని మనకున్న దానిలో ఇతరులకు,పేదలకు సహాయపడటంలో ఎంతో సంతృప్తి ఉంటుందని అన్నారు. ఉప్పర కృష్ణ పడుతున్న ఇబ్బంది చూసి తక్షణమే స్పందించి షాపు ఏర్పాటు చేసినందుకు వత్సవాయి గ్రామస్తులు, మండల ప్రజలు, వివిధ ప్రజా సంఘాల నాయకులు ఎస్సై అభిమన్య కు ప్రత్యేక అభినందనలు తెలియజేశారు.

## తెలంగాణలోని అన్ని ప్రభుత్వ యూనివర్సిటీ లకు వీసీలను నియమించాలి

**-టీచింగ్,నాన్ టీచింగ్ పోస్టులను భర్తీ చేయాలి**



**తరంగాలు /హన్మకొండ ప్రతినిధి**

వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర్ రాజనరసింహ కు వినతిపత్రం పుష్పగుచ్చం ఇచ్చిన ఓయూ జేఏసీ చైర్మెన్ కొత్తపల్లి తిరుపతి తెలంగాణ రాష్ట్రం లోని అన్ని ప్రభుత్వ యూనివర్సిటీ లకు వీసీలను నియమిచాలని విద్య ఆరోగ్యశాఖ మంత్రి దామోదర రాజనరసింహ ను కలసి వినతిపత్రం,పుష్పగుచ్చం ఇచ్చిన ఓయూ జేఏసీ చైర్మెన్ కొత్తపల్లి తిరుపతి ఈ సంధర్భంగా మాట్లాడుతూ....యూనివర్సిటీ లలో ఇంచార్జ్ ఐఏఎస్ ల పాలన వలన అకడమిక్,పరిశోధన పరమైన అభివృద్ధి కుంటుపడుతుందని అదేవిధంగా పాలనాపరమైన ఇబ్బందులు తలెత్తుతున్నాయని అన్నారు. ఐఏఎస్ లు అందుబాటులో ఉండకపోవడం వలన విద్యార్థుల సమస్యలను పరిష్కారించే వారు కరువయ్యారు అని అందువలన తెలంగాణ రాష్ట్రంలో అన్ని ప్రభుత్వ యూనివర్సిటీ లకు వైస్ ఛాన్సులర్ లను నియమిచాలని కోరారు. యూనివర్సిటీ లకు నియమించే వైస్ ఛాన్సులర్ లను ఎటువంటి రాజకీయ జోక్యం,అవినీతి కి ఆస్కారం లేని మంచి అకడమిక్,పరిశోధన రంగాలలో అనుభవం కలిగిన ప్రొఫెసర్లను మాత్రమే నియమించాలని అన్నారు. అటువంటి వారు మాత్రమే విద్యార్థుల శ్రేయస్సును దృష్టిలో పెట్టుకుంటారు అదే సమయంలో యూనివర్సిటీ లను అన్ని రంగాలలో అభివృద్ధి పథంలో ముందుకు తీసుకుపోతారు అని అన్నారు. అదేవిధంగా యూనివర్సిటీ లో ఖాళీగా ఉన్న టీచింగ్,నాన్ టీచింగ్ పోస్టులు,ఎస్సి ఎస్టీల బ్యాక్ లాగ్ ఉద్యోగాలను భర్తీ చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో పులిగంటి సురేష్, పులిగంటి వేణు కాంగ్రెస్ నాయకులు, శివశంకర్, రాజు, రవి, శ్రీనివాస్, కుమార్, చందు, బాలు, వేణు, సూరి, అజయ్, ప్రశాంత్, మహేష్, సంతోష్, ప్రవీణ్, ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

# పార్టీ మారే ప్రసక్తి లేదు





**-కార్యకర్తలను కంటికి రెప్పల కాపాడుకుంటా**
**-ఊపిరి ఉన్నంతవరకు ప్రజా సేవకై పాటుపడుతా**
**-ప్రజా సమస్యలపై ప్రతిపక్షమై గళం ఎత్తాలి**
**-మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు**

**తరంగాలు ప్రతినిధి/రాయపర్తి:**

ఎట్టి పరిస్థితుల్లో పార్టీ మారే ప్రసక్తే లేదని, కార్యకర్తలను కంటికి రెప్పలా కాపాడుకుంటానని మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు అన్నారు. సోమవారం రాయపర్తి మండల కేంద్రంలోని బీఆర్ఎస్ మండల పార్టీ కార్యాలయం లో ముఖ్య కార్యకర్తల విస్తృత స్థాయి సమావేశంలో ముఖ్య అతిథులుగా రాష్ట్ర మాజీ మంత్రి, బిఆర్ఎస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జి ఎర్రబెల్లి దయాకర్ రావు,రాయపర్తి మండల పార్టీ ఎన్నికల ఇంచార్జి గుడిపూడి గోపాల్ రావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎర్రబెల్లి దయాకర్ రావు మాట్లాడుతూ... సాధ్యం కానీ హామీలతో గారడి చేసి గద్దెకింది కాంగ్రెస్ ప్రభుత్వం అని అన్నారు. 6 గ్యారంటీలతో ఒక ఫెయిల్యూర్ ప్రభుత్వంగా మిగిలిపోతుందన్నారు. ఈ మోసపూరిత హామీలను ప్రజల్లోకి బలంగా తీసుకువెళ్లేందుకు ప్రతి గ్రామం నుండి ఒక బలమైన కార్యకర్తలను తయారు చేసుకోవాల్సిన అవసరం ఉందన్నారు. ప్రతి ఒక్క కార్యకర్త కలసికట్టుగా పనిచేసి పార్టీకి పూర్వ వైభవం తెచ్చేలా కష్టపడాల్సిన అవసరం ఉందన్నారు. సోషల్ మీడియాలో నాపై వస్తున్నటువంటి పార్టీ మార్పుపై పుకార్లను మీరెవరు నమ్మొద్దని అన్నారు. రానున్న స్థానిక సంస్థల ఎన్నికలకు సిద్ధం కావాలి అన్ని విధాలు అండగా ఉంటా,గెలిపించుకుంటానని అన్నారు. కష్టపడే ప్రతి కార్యకర్తని కంటికి రెప్పలా కాపాడుకునే బాధ్యత నాది అని,త్వరలోనే గ్రామ గ్రామాన రివ్యూ మీటింగ్ లు పెట్టి కష్టపడే ప్రతి కార్యకర్తకి తగిన గుర్తింపు ఇస్తూ పార్టీ బలోపేతానికి భవిష్యత్ ప్రణాళికలను రూపొందించుకుందామన్నారు. సోషల్ మీడియా పరంగా ప్రతి ఒక్కరూ ముందు ఉండాలి సోషల్ మీడియ ద్వారా ఈ కాంగ్రెస్ ప్రభుత్వం చేసినటువంటి మోసపూరిత హామీలను ఎప్పటికప్పుడు ప్రజల్లోకి తీసుకెళ్ళాలని దిశా నిర్దేశం చేశారు. ఈ కార్యక్రమంలో రాయపర్తి భారత రాష్ట్ర సమితి నాయకులు, మాజీ ప్రజాప్రతినిధులు పార్టీ ముఖ్య నాయకులు, అభిమానులు, యువజన, సోషల్ మీడియా, మహిళ నాయకులు ,తదితరులు పాల్గొన్నారు.

## ఇల్లందకు చేరుకున్న సెంట్రల్ అసిస్టెంట్ సెక్షన్ ఆఫీసర్స్ బృందం

**-స్వాగతం పలికిన ఎంపీడీవో, పిఆర్ అండ్ ఆర్డి ఉద్యోగులు**
**-కార్యచరణ పై క్షేత్రస్థాయి ఉద్యోగులతో సమావేశం**



గ్రామీణ ప్రాంతాల్లో జరిగే కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల సంక్షేమ అభివృద్ధి పథకాలను పరిశీలించి అధ్యయనం చేయుటకు గాను మద్రి చెన్నారెడ్డి మానవ వనరుల గ్రామీణ అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో సెంట్రల్ అసిస్టెంట్ సెక్షన్ ఆఫీసర్స్ బృందం సోమవారం మండలంలోని ఇల్లంద గ్రామాన్ని చేరుకున్నట్లు వర్ధన్నపేట ఎంపీడీవో వెంకటరమణ తెలిపారు. 05 గురు సభ్యులతో కూడిన ఈ బృందం 29 జూలై నుండి 03 ఆగస్టు వరకు గ్రామంలో సందర్శించి పలు ప్రభుత్వ శాఖల పనితీరును పరిశీలించనున్నట్లు ఆమె పేర్కొన్నారు. ఐదు రోజుల కార్యాచరణ ప్రణాళికను రూపొందించుటకుగాను సోమవారం మండల, గ్రామస్థాయి సిబ్బందితో సమావేశం నిర్వహించడం జరిగింది. అంతేకాకుండా గ్రామపంచాయతీ నిర్వహించే పలు రికార్డులను కూడా పరిశీలించడం జరిగింది. ఈ సమావేశంలో ఎంపీడీవో వెంకటరమణ, ఎంపీఈఓ ధనలక్ష్మి, ఏపీఓ నాగేశ్వరరావు, ఏపిఎం వేణు, సీసీ గోలి కొమురయ్య ,టి ఏ రాజు, పంచాయతీ కార్యదర్శి రామారావు, సెర్ప్ వివో ఏలు శోభ, రమ్య ,స్రవంతి ,రమ, అంగన్వాడి టీచర్లు మాధవి, భారతి, ఫీల్డ్ అసిస్టెంట్ రేణుక, గ్రామపంచాయతీ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## కేంద్ర బడ్జెట్లో వ్యవసాయ కార్మికులకు నిధులు పెంచాలి

**-బికేయంయు జాతీయ కార్యవర్గ సభ్యులు వెంకట్రాములు**



**తరంగాలు ప్రతినిధి/వరంగల్:**

కేంద్ర బడ్జెట్లో జాతీయ ఉపాధి హామీ పనులకు రెండు లక్షల 70 వేల కోట్లు కేటాయించాలని భారతీయ ఖేత్ మజ్దూర్ యూనియన్ జాతీయ కార్యవర్గ సభ్యులు తాటిపాముల వెంకట్రాములు డిమాండ్ చేశారు. వ్యవసాయ కార్మిక సంఘం వరంగల్ జిల్లా కార్యకర్తల సమావేశం సోమవారం శివనగర్ ,తమ్మెర భవన్ లో ఉపాధ్యక్షురాలు హంస మంజుల అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా వెంకట్రాములు హాజరై మాట్లాడుతూ రైతు కూలీలు లోకసభ ఎన్నికలలో తగిన గుణపాఠం చెప్పినా మోడీ ప్రభుత్వ విధానాలలో మార్పురాకపోవడం విడ్డూరంగా ఉందన్నారు. పార్లమెంటు సమావేశాలలో వ్యవసాయ కార్మిక సమగ్ర సంక్షేమ చట్టం చేసి అమలు పరచాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వం పేదల ఇళ్లస్థలాలకు పట్టాలిచ్చి, ఇల్లునిర్మించుకోవడానికి ఆరు లక్షల రూపాయలు ఇవ్వాలని, సామాజిక పెన్షన్ రూ. 4వేలకు పెంచి అమలుపరచాలన్నారు. వ్యవసాయకూలీలకు సంవత్సరానికి రూ. 12వేలు ఇస్తామన్న వాగ్దానం సత్వరమే అమలుపరచాలన్నారు. రైతుభరోసాలాగా కూలి భరోసా పథకం ప్రవేశపెట్టేందుకు శాసనసభ సమావేశాలలో చర్చించాలన్నారు. ప్రమాదవశాత్తు మరణించిన కూలీలకు 25 లక్షల రూపాయల ఎక్స్గ్రేషియో చెల్లించాలన్నారు. జాతీయ సమితి సభ్యులు మోతె లింగారెడ్డి మాట్లాడుతూ ఆగస్టు3,4 తేదీల్లో వేములవాడలో జరగనున్న రాష్ట్రస్థాయి శిక్షణశిబిరాలు జయప్రదంచేయాలన్నారు. జిల్లాలో నిర్వహించిన కార్యకలాపాలను, భవిష్యత్ కర్తవ్యాన్ని జిల్లా అధ్యక్షురాలు సిలువేరి విజయ ,ప్రధాన కార్యదర్శి అక్కపల్లిరమేష్ వివరించి గ్రామాలలో కార్మిక సంఘాన్ని బలోపేతం చేయాలన్నారు. ఈ సమావేశంలోపిట్టల సతీష్,జాన్ పాల్, కే. భాగ్య,చింతల సారయ్య, గట్టిగొప్పుల అశోక్ ,సారమ్మ ,తదితరులు పాల్గొన్నారు.

## మాదిగ సంఘాల మహాకూటమి చలో ఢిల్లీ గోడపత్రిక ఆవిష్కరణ



**తరంగాలు/మిర్యాలగూడ ప్రతినిధి**

మాదిగ సంఘాల మహాకూటమి చైర్మన్ పోకల కిరణ్ ఆధ్వర్యంలో ఎస్సీ వర్గీకరణ బిల్లును వెంటనే పార్లమెంటులో ప్రవేశ పెట్టలని ఢిల్లీ లోనీ జంతర్ మంతర్ ధర్నా చౌక్ వద్ద ఆగస్ట్ 5 తేదీన జరిగే ధర్మదీక్ష కార్యక్రమం విజయవంతం చేయాలని నిన్న చలో ఢిల్లీ ధర్మదీక్ష నిరసన కార్యక్రమం గోడపత్రిక మిర్యాలగూడ లో ఆవిష్కరణ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో మిర్యాలగూడ డివిజన్ మహాకూటమి నాయకులు పోలేపల్లి ఉదయ్ కుమార్, పోకల రవికుమార్, ఊర రామకృష్ణ(ఆర్ కె ),గూడపూరి శ్రీనివాస్, కొత్తపల్లి సైదులు,మంద శ్రీనివాస్, దైద రవికుమార్, మంద సైదులు, అక్కినపల్లి సైదులు, ఇరుగు మధు, శేఖర్, బొంగరాల సంజీవ్,బొంగరాల వెంకటయ్య,వరదబాక కిరణ్, చిర్ర మల్లయ్య, మాసర రాము, కడియం బాబు, కోటశోభన్, శేఖర్, సన్నీ తదితరులు పాల్గొన్నారు.

## యూత్ కాంగ్రెస్ విస్తీరణానికి కృషి చేస్తా

**కడ్తాల్ తరంగాలు**



కడ్తాల్ IYC అనే ఆప్ ద్వారా జరగబోయే యూత్ కాంగ్రెస్ ఎన్నికల్లో అమూల్యమైన ఓటు వేసి గెలిపించగలరని రెండు చేతులు చాచి అడుగుతున్న ఆలోచించండి ఒక్క అవకాశం ఇవ్వండి అని యూత్ కాంగ్రెస్ కార్యకర్తలకు అసెంబ్లీ యూత్ కాంగ్రెస్ అధ్యక్ష అభ్యర్థి మొహ్మద్ ఇమ్రాన్ బాబా ఒక ప్రకటనలో కోరారు.

## బిజినెస్

## ఇక టోల్ గేట్లు ఉండవు.. వసూళ్లు మాత్రం ఆగవు

# త్వరలోనే శాటిలైట్ ఆధారిత టోల్ కలెక్షన్ వ్యవస్థ



టోల్ గేట్ల యుగం ముగిసిందా? ఇకపై శాటిలైట్ ఆధారిత టోల్ వసూళ్ల యుగం రానుందా? అంటే అవుననే చెబుతోంది భారత ప్రభుత్వం. మారుతున్న కాలానికి తగ్గట్టే పన్నులు, సుంకాలు, టోల్ వసూళ్లలో సరికొత్త సాంకేతిక పరిజ్ఞానం అందుబాటులోకి వస్తోంది. ఎంతో ఖర్చుతో నిర్మించే జాతీయ రహదారులు, 'ఎక్స్‌ప్రెస్ వే'ల మీద టోల్ గేట్లు ఏర్పాటు చేసి, వాహనదారుల నుంచి టోల్ వసూల్ చేయడం అందరికీ తెలిసిన విషయమే. ప్రారంభంలో టోల్ గేట్ల వద్ద నగదు రూపేణా చెల్లింపులు జరిగేవి. అయితే ఆ నగదు చెల్లింపుల కారణంగా టోల్ గేట్ల వద్ద వాహనాలు ఎక్కువ సేపు నిలిపి ఉంచాల్సిన పరిస్థితులు తలెత్తేవి. మరోవైపు దొంగలు, దోపిడీ ముఠాలు టోల్ గేట్లను లక్ష్యంగా చేసుకుని వసూలు చేసిన టోల్ సొమ్మును దోచుకుపోయిన ఘటనలు చాలా నమోదయ్యాయి. కాలక్రమంలో క్రెడిట్ / డెబిట్ కార్డుల ద్వారా చెల్లింపులు అందుబాటులోకి వచ్చాయి. చిల్లర నగదు తిరిగిచ్చే విషయంలో జరుగుతున్న జాప్యాన్ని కార్డుల ద్వారా చెల్లింపులు నివారించినప్పటికీ, ఇది కూడా వేగవంతమైన చెల్లింపుల విధానంగా నిలబడలేకపోయింది. అయితే కార్డు ద్వారా చెల్లించే సొమ్ము నేరుగా బ్యాంకు ఖాతాల్లోకి చేరడంతో దోపిడీ ముఠాల బెడద కొంతమేర తగ్గింది. తాజాగా ప్రస్తుతం అమలవుతున్న 'ఫాస్టాగ్' విధానంతో చిల్లర నగదు, వసూలు చేసిన సొమ్ముకు భద్రత వంటి సమస్యలు పూర్తిగా పరిష్కారమవడంతో పాటు వాహనాలు వేగంగా టోల్ గేటు దాటుకుని ముందుకెళ్లేందుకు ఆస్కారం కలిగింది. ఉదాహరణకు ఒక టోల్ గేట్ వద్ద పాత విధానంతో సగటున ఒక వాహనం గేట్ దాటేందుకు 8 నిమిషాల సమయం పడితే, ఫాస్టాగ్ కారణంగా అది 47 సెకన్లకు పరిమితమైంది. ప్రతి వాహనానికి 'ఫాస్ట్ ట్యాగ్' తప్పనిసరి చేయడంతో దేశవ్యాప్తంగా అన్ని రాష్ట్రాల్లో ఈ విధానం కొనసాగుతోంది.అయితే టోల్ విధానంలో ప్రయాణించిన దూరానికి తగ్గట్టు సమంగా చెల్లింపులు జరగడం లేదు. టోల్ గేట్ దాటిన వెంటనే గమ్యం చేరేవారైనా, మరో టోల్ గేట్ కంటే ముందు గమ్యం చేరినవారైనా ఒకే మొత్తంలో టోల్ చెల్లించాల్సి వస్తోంది. జాతీయ రహదారులపై సగటున ప్రతి 60 కి.మీ దూరానికి ఒక టోల్ గేట్ ఉంటుంది. ప్రతి టోల్ గేట్ వద్ద నిర్ణీత సొమ్ము వసూల్ అవుతుంది. ఒక కారు 61కి.మీ ప్రయాణించినా, 119 కి.మీ ప్రయాణించినా ఒకే మొత్తంలో చెల్లింపులు జరపాల్సిన పరిస్థితి ఈ వ్యవస్థలో ఉంది. ఈ తారతమ్యాలను సరిదిద్దేందుకు కేంద్ర ప్రభుత్వం ప్రయాణించిన దూరానికి మాత్రమే చెల్లింపులు జరిపేలా సరికొత్తగా శాటిలైట్ టెక్నాలజీని వినియోగించుకోవాలని చూస్తోంది.

# అల్ట్రాటెక్ చేతికి ఇండియా సిమెంట్స్

**-ప్రమోటర్ల నుంచి 32.72% వాటా**
**-కొనుగోలుకు రూ.3,954 కోట్లతో ఒప్పందం**




వేగంగా విస్తరిస్తున్న దక్షిణాది సిమెంట్ మార్కెట్‌లో, ముఖ్యంగా తమిళనాడులో తమ పట్టును మరింత పెంచుకునేందుకు ఆదిత్య బిర్లా గ్రూపు ఆధ్వర్యంలోని అల్ట్రాటెక్ సిమెంట్ కంపెనీ ప్రయత్నిస్తున్నది. అందులో భాగంగా ఇండియా సిమెంట్స్ లిమిటెడ్ (ఐసీఎల్) సంస్థ ప్రమోటర్లతోపాటు వారి అసోసియేట్ల నుంచి 32.72% వాటాను కొనుగోలు చేసేందుకు రూ.3,954 కోట్ల ఒప్పందాన్ని కుదుర్చుకున్నది. దీనితోపాటు ఐసీఎల్ షేర్‌హోల్డర్ల నుంచి మరో 26% వాటాను కొనుగోలు చేసేందుకు రూ.3,142.35 కోట్ల ఓపెన్ ఆఫర్‌ను ప్రకటించింది.దేశంలోని అతిపెద్ద సిమెంట్ తయారీ సంస్థల్లో రెండవదిగా ఉన్న అదానీ గ్రూపు రూ.10,422 కోట్లతో హైదరాబాద్‌కు చెందిన పెన్నా సిమెంట్ కంపెనీని కొనుగోలు చేస్తున్నట్టు ప్రకటించిన నెల తర్వాత అల్ట్రాటెక్ నుంచి ఈ ప్రకటన వెలువడింది. పెన్నా కంపెనీని కొనుగోలు చేయడంతో అదానీ గ్రూప్ వార్షిక సిమెంట్ తయారీ సామర్థ్యం 14 మిలియన్ టన్నులు పెరిగి 93 మిలియన్ టన్నులకు చేరుతుంది. కాగా, అల్ట్రాటెక్ 154.86 మిలియన్ టన్నుల స్థాపిత సామర్థ్యంతో గ్రే సిమెంట్‌ను తయారు చేస్తోంది.

# ఓలా ఎలక్ట్రిక్ కు షాక్.. లీగల్ నోటీసు ఇచ్చిన మ్యాప్ మై ఇండియా.. ఎందుకంటే..?!




మరో మూడు రోజుల్లో ఐపీఓకు వెళ్లనున్న ఎలక్ట్రిక్ టూ వీలర్స్ తయారీ సంస్థ 'ఓలా ఎలక్ట్రిక్ ( Ola Electric ) కు మ్యాప్ మై ఇండియా ( MapMy India ) మాతృసంస్థ సీఈ ఇన్ఫో సిస్టమ్స్ CE Info Systems షాక్ ఇచ్చింది. ఓలా ఎలక్ట్రిక్ తమ వాహనాలకు సొంతంగా మ్యాపింగ్ సర్వీసులను ప్రవేశపెట్టేందుకు తమ డేటాను తస్కరించిందని సీఈ ఇన్ఫో సిస్టమ్స్ ఆరోపించింది. ఈ విషయమై ఓలా ఎలక్ట్రిక్ యాజమాన్యానికి లీగల్ నోటీసు జారీ చేసింది. ఓలా ఎలక్ట్రిక్ తమతో చేసుకున్న లైసెన్సింగ్ ఒప్పందాన్ని ఉల్లంఘించిందని సీఈ ఇన్ఫో సిస్టమ్స్ తన లీగల్ నోటీసులో పేర్కొంది. ఎస్1 ప్రో ( S1 Pro ) స్కూటర్ల కోసం నేవిగేషన్ సర్వీసులు అందించడానికి 2022లో మ్యాప్ మై ఇండియా సంస్థను భాగస్వామిని చేసింది.తమతో ఓలా ఎలక్ట్రిక్ ( Ola Electric ) చేసుకున్న ఒప్పందం ప్రకారం 'లైసెన్స్‌డ్ ప్రొడక్టు సాఫ్ట్‌వేర్ లేదా ఏపీఐ (అప్లికేషన్ ప్రోగ్రామింగ్ ఇంటర్‌ఫేస్) నుంచి ఏదేనీ కోడ్ సోర్స్‌ను రిప్లికేట్ చేయకుండా నిషేధం విధించినట్లు మ్యాప్ మై ఇండియా తెలిపింది. 'మీరు మా క్లయింట్ ప్రొప్రైటరీకి చెందిన వనరుల నుంచి ఏపీఐ (అప్లికేషన్ ప్రోగ్రామింగ్ఇంటర్ ఫేస్), ఎస్డీకేఎస్ (సాఫ్ట్‌వేర్ డెవలప్ మెంట్ కిట్స్) డూప్లికేట్ చేసి ఓలా మ్యాప్స్ నిర్మించారు. మీ కమర్షియల్ లాభాల కోసం మా క్లయింట్ ప్రత్యేకమైన డేటాను మీరు చట్ట విరుద్ధంగా కాపీ చేశారు' అని సీఈ ఇన్ఫో సిస్టమ్స్ పేర్కొంది. బెంగళూరు కేంద్రంగా పని చేస్తున్న ఓలా ఎ లక్ట్రిక్.. ఈ నెల ప్రారంభంలో గూగుల్ మ్యాప్స్ స్థానే ఓలా మ్యాప్స్ ప్రవేశ పెట్టింది.

# సంజూ కెరీర్ క్లోజ్ అయినట్లే..!!




టీమిండియా మరో సిరీస్?ను పట్టేసింది. శ్రీలంకతో జరుగుతున్న టీ20 సిరీస్?ను 2-0తో కైవసం చేసుకుంది. సిరీస్ విజయం, ఆటగాళ్ల ప్రదర్శనపై కెప్టెన్ సూర్య, కోచ్ గంభీర్ జోడీ హ్యాపీగా ఉన్నారు. కానీ ఆ ఒక్కడి విషయంలో మాత్రం సంతోషంగా లేరు. అవును, వికెట్ కీపర్, బ్యాటర్ సంజూ శాంసన్ విషయంలో టీమ్ మేనేజ్?మెంట్ అసంతృప్తితో ఉంది. ఇన్నాళ్లూ అవకాశాలు ఇవ్వట్లేదు, అతడి కంటే జూనియర్లకు ఛాన్సులు ఇస్తున్నారు.. ఇది దారుణం అంటూ మేనేజ్?మెంట్?ను తిడుతూ చాలా మంది సంజూకు మద్దతుగా ఉంటూ వచ్చారు. కానీ ఈ మధ్య దొరికిన ఆపర్చునిటీస్?ను అతడు సరిగ్గా యూజ్ చేసుకోలేకపోతున్నాడు. శ్రీలంకతో సిరీస్?లో మొదటి టీ20లో సంజూను పక్కనబెట్టారు. కానీ రెండో మ్యాచ్?లో మాత్రం అతడ్ని ప్లేయింగ్ ఎలెవన్?లోకి తీసుకున్నారు. వైస్ కెప్టెన్ శుబ్?మన్ గిల్?ను పక్కనబెట్టి మరీ సంజూకు మెయిన్ టీమ్?లో ఛాన్స్ ఇచ్చారు. అంతేకాదు ఓపెనింగ్ చేయమంటూ ఎంకరేజ్ చేశారు. కానీ శాంసన్ మాత్రం ఆడిన తొలి బంతికే క్లీన్?బౌల్డ్ అయ్యాడు. లంక స్పిన్నర్ మహీష తీక్షణ వేసిన క్యారమ్ బాల్ అతడి బ్యాట్?ను దాటుకొని వెళ్లి స్టంప్స్?ను గిరాటేసింది. ఎలాంటి ఫుట్ మూమెంట్ లేకపోవడం, బాల్ స్కిడ్ అయి లోపలికి దూసుకురాకపోవడంతో అతడు దాన్ని డిఫెన్స్ చేయలేకపోయాడు. గోల్డెన్ డక్? కావడంతో నిరాశతో క్రీజు వీడాడు. లేక లేక వచ్చిన అవకాశాన్ని చేజార్చడంతో అందరూ శాంసన్?ను తప్పుబడుతున్నారు. ప్రస్తుతం టీమిండియాలో ఉన్న తీవ్ర పోటీ నేపథ్యంలో ఇక అతడి కెరీర్ క్లోజ్ అయినట్లేనని అంటున్నారు. ఛాన్స్ ఇస్తే దాన్ని యూజ్ చేసుకోలేదని.. ఇది అతడి స్వయంకృతమేనని కామెంట్స్ చేస్తున్నారు. సంజూకు ఇంకో అవకాశం దొరుకుతుందని చెప్పలేని పరిస్థితి. ఎందుకంటే అతడికి ఏ గాడ్?ఫాదర్ లేదు. బీసీసీఐ నుంచి గానీ టీమ్ మేనేజ్?మెంట్ నుంచి గానీ స్ట్రాంగ్ సపోర్ట్ లేదు. ఏడుగురు కెప్టెన్లు డ్రాప్ చేసిన ఏకైక ప్లేయర్ అతడు. కానీ తనకు ఎవరి మద్దతు లేదని, ఆడితే తప్ప టీమ్?లో ఉంచరని అతడు గ్రహించనట్లే కనిపిస్తున్నాడు. ప్రస్తుత సారథి సూర్య ఛాన్స్ ఇచ్చినా నిరూపించుకోలేకపోయాడు శాంసన్. వైస్ కెప్టెన్?ను తీసేసి మరీ ఆడించినా అవకాశాన్ని సద్వినియోగం చేసుకోలేకపోయాడు. ఇక అతడ్ని ఎవరూ బ్యాకప్ చేస్తారు? సంజూలాగే అరకొర అవకాశాలు దక్కించుకున్న యంగ్?స్టర్ యశస్వి జైస్వాల్ ప్రతి ఛాన్స్?ను ఉపయోగించుకొని ఇప్పుడు త్రీ ఫార్మాట్ ప్లేయర్?గా ఎదిగాడు. కానీ సంజూ మాత్రం ప్లేయింగ్ ఎలెవన్?లో చోటు దక్కితే గొప్ప అనే సిచ్యువేషన్?లో ఉన్నాడు. ఈ పరిస్థితికి కెప్టెన్లు, టీమ్ మేనేజ్?మెంట్, బోర్డును తప్పు పట్టడం కాదని.. సంజూ అవకాశాల్ని అందిపుచ్చుకోకపోవడమే కారణమని ఎక్స్?పర్ట్స్ అంటున్నారు


## స్పోర్ట్స్

# వర్షం మాకు కలిసొచ్చింది: సూర్యకుమార్



టీ20 ఫార్మాట్‌లో సానుకూల దృక్పథం, భయంలేని ఆట తీరుతో ముందుకు సాగుతామని టీమిండియా కెప్టెన్ సూర్యకుమార్ యాదవ్ తెలిపాడు. వర్షం రావడం తమకు కలిసొచ్చిందని, బ్యాటర్ల ఆటతీరు అద్భుతం అని ప్రశంసించాడు. ఇప్పటి వరకు బెంచ్‌కు పరిమితమైన వారిని తర్వాత మ్యాచ్‌లో ఆడించడంపై నిర్ణయం తీసుకుంటమని సూర్య చెప్పాడు. పల్లెకెలె వేదికగా ఆదివారం శ్రీలంకతో జరిగిన రెండో టీ20లో భారత్ ఘన విజయం సాధించింది. దాంతో మూడు టీ20ల సిరీస్‌ను మరో మ్యాచ్ మిగిలుండగానే సూర్య సేన కైవసం చేసుకుంది. మ్యాచ్ అనంతరం కెప్టెన్ సూర్యకుమార్ యాదవ్ మాట్లాడుతూ%ౌ% 'టోర్నమెంట్ ఆరంభానికి ముందు మేం ఎలా ఆడాలనుకుంటున్నామో చెప్పాం. ఇదే ధోరణితో ముందుకు వెళ్లాలనుకుంటున్నాం. చిన్న లక్ష్యమైనా లేదా భారీ ఛేదన అయినా ఇలానే ఆడుతాం. వాతావరణాన్ని పరిశీలించాక శ్రీలంకను 160 పరుగుల కంటే తక్కువకు కట్టడి చేయాలనుకున్నాం. మా బౌలర్లు రాణించారు. వర్షం రావడం మాకు కలిసొచ్చింది. మా బ్యాటర్ల ఆటతీరు అద్భుతం. ఇప్పటివరకు బెంచ్‌కు పరిమితమైన వారిని తర్వాత మ్యాచ్‌లో ఆడించడంపై నిర్ణయం తీసుకుంటాం. యువకుల ఆట పట్ల చాలా సంతోషంగా ఉంది' అని చెప్పాడు.శ్రీలంక సిరీస్‌తో సూర్యకుమార్ యాదవ్ భారత టీ20 పగ్గాలు చేపట్టిన విషయం తెలిసిందే. రోహిత్ శర్మ వారసుడిగా సూర్య వచ్చే టీ20 ప్రపంచకప్ వరకు కొనసాగనున్నాడు. శ్రీలంక సిరీస్‌లోని ఇప్పటివరకు ఆడిన రెండు మ్యాచుల్లోనూ సూర్య కెప్టెన్ ఇన్నింగ్స్ ఆడాడు. రెండో టీ20లో భారత్ 7 వికెట్ల తేడాతో ఘన విజయం సాధించింది. మొదట శ్రీలంక 20 ఓవర్లలో 9 వికెట్లకు 161 పరుగులు చేసింది. వర్షం కారణంగా భారత్ లక్ష్యాన్ని 8 ఓవర్లలో 78 పరుగులుగా సవరించారు. 6.3 ఓవర్లలో 3 వికెట్స్ కోల్పోయి టీమిండియా లక్ష్యాన్ని ఛేదించింది.

# ఎయిర్ రైఫిల్ ఫైనల్లో పతకాన్ని కోల్పోయిన భారత మహిళా షూటర్



పారిస్ ఒలింపిక్స్‌లో మహిళల 10 మీటర్ల ఎయిర్ రైఫిల్ ఫైనల్లో భారత మహిళా షూటర్ రమితా జిందాల్ పతకాన్ని కోల్పోయింది. మహిళల 10 మీటర్ల ఎయిర్ రైఫిల్ ఈవెంట్ ఫైనల్‌లో రమితా జిందాల్ ఏడో స్థానంలో నిలిచింది. ఎనిమిది మంది షూటర్ల ఫైనల్లో 20 ఏళ్ల రమిత 145.3 స్కోర్ చేసింది. ఎలిమినేషన్ల ప్రారంభమైనప్పుడు ఆమె 10 షాట్ల తర్వాత ఏడో స్థానంలో ఉంది. ఆ తర్వాత, ఆమె 10.5 షాట్‌తో ఆరో స్థానంలో నిలిచింది. దీంతో.. నార్వేకు చెందిన హేగ్ లియానెట్ దస్తాద్ నిష్క్రమించింది. తదుపరి షాట్‌లో రమిత ఔట్ అయింది. ఆదివారం జరిగిన క్వాలిఫికేషన్‌లో ఆమె ఐదో స్థానంలో నిలిచింది. తరువాతి రెండు షాట్‌లలో కూడా రమిత వెనుకబడిపోయింది. రమిత 10.2 షాట్‌తో ప్రారంభించి ఐదవ స్థానానికి చేరుకుంది. ఎలిమినేషన్ కంటే 0.2 పాయింట్లు ముందుంది. ఆ తర్వాత ఆమె మళ్లీ 10.2 షాట్ ఆడింది. దీంతో.. రమిత ఆరో స్థానానికి పడిపోయింది. ఆ తర్వాత షూటాఫ్‌లో రమిత 10.5 స్కోర్ చేసింది. అయితే రమిత ప్రత్యర్థి ముల్లర్ 10.8 స్కోర్ చేయడం ద్వారా పోటీలో నిలబడ్డాడు. ఈ విధంగా రమిత ప్రయాణం ఏడో స్థానంతో ముగిసింది. ఇదిలా ఉంటే.. కొరియాకు చెందిన హ్యోజిన్ బాన్, షూట్ ఆఫ్‌లో చైనాకు చెందిన యుటింగ్ హువాంగ్‌ను ఓడించి బంగారు పతకాన్ని గెలుచుకున్నాడు. స్విట్జర్లాండ్‌కు చెందిన ఆడ్రీ గోగ్నియట్ కాంస్య పతకాన్ని గెలుచుకున్నాడు. కాగా..రమితా జిందాల్ హాంగ్‌జౌ ఆసియా క్రీడల కాంస్య పతకం సాధించింది. దేశవాళీ ట్రయల్స్‌లో ప్రపంచ ఛాంపియన్‌షిప్ పతక విజేతలు మెహులీ ఘోష్.. తిలోత్తమ సేన్‌లను ఓడించి పారిస్‌కు ఒలింపిక్స్?కు వెళ్లింది.

తరంగాలు
Tharangalu Daily News Paper



# అంత ప్రేమను ఊహించలేదు

ప్రస్తుతం రష్మిక క్రేజ్ మామూలుగా లేదు. కేవలం ఆమె కోసమే టిక్కెట్స్ తెగే స్థాయికి ఎదిగింది నేషనల్ క్రష్ రష్మిక. అలాంటి స్టార్ పబ్లిక్ ఈవెంట్‌లో పాల్గొంటే ఏమన్నా ఉందా!? అభిమానుల్ని కంట్రోల్ చేయడం చిన్న విషయం కాదు కదా.. రీసెంట్‌గా కేరళలో ఇలాంటి పరిస్థితే ఎదురైంది. రష్మిక కేరళలోని కరునాగపల్లిలో ఓ పబ్లిక్ ఈవెంట్‌కి హాజరైంది. దాంతో వేలాదిగా అభిమానులు తరలివచ్చారు. కంట్రోల్ చేయడం కేరళ పోలీసులకు పెద్ద టాస్క్‌గా మారింది. దీనిపై రష్మిక తన ఎక్స్(ట్విటర్) ద్వారా స్పందించింది. జూలై 25 నా జీవితంలో మర్చిపోలేను. కేరళ కరునాగపల్లి ప్రజానీకం నాపై చూపించిన ప్రేమ మాటల్లో చెప్పలేకపోతున్నా. అంత ప్రేమను అస్సలు ఊహించలేదు. నా హృదయం ఆనందంతో నిండిపోయింది. ఇంత ఆరాధింపబడటానికీ.. ఇంత ప్రేమను పొందటానికీ నేనేం చేశాను? కేవలం ఒక నటిని ఇంతగా అభిమానిస్తారా? సంతోషంలో మాటలు రావడంలేదు. మిమ్మల్ని ఎప్పటికీ ప్రేమిస్తూనే ఉంటా' అంటూ భావోద్వేగానికి లోనయ్యింది రష్మిక.

# ఓదెల సినిమా కోసం బోనం ఎత్తిన తమన్నా

మిల్కీ బ్యూటీ తమన్నా ప్రధాన పాత్రలో నటిస్తున్న తాజా చిత్రం ఓదెల 2. ఓదెల సినిమాకు సీక్వెల్‌గా వస్తున్న ఈ సినిమాకు టాలీవుడ్ దర్శకుడు సంపత్ నంది కథను అందిస్తుండగా.. అశోక్ తేజ దర్శకత్వం వహిస్తున్నాడు. ప్రస్తుతం శరవేగంగా షూటింగ్ జరుపుకుంటున్న ఈ చిత్రం పాన్ ఇండియా లెవల్లో రిలీజ్ అవ్వడానికి సిద్ధం అవుతుంది. అయితే హైదరాబాద్ ఆషాడ బోనాల పండుగ సందర్భంగా చిత్రబృందం పండుగ శుభాకాంక్షలు తెలుపుతూ కొత్త పోస్టర్‌ను విడుదల చేసింది. ఈ పోస్టర్‌లో తమన్నా బోనం ఎత్తుకుని వస్తున్నట్లు పోస్టర్ ఉంది. కాగా ఈ పోస్టర్ సోషల్ మీడియాలో వైరల్ అవుతుంది. ఈ సినిమాలో తమన్నా శివశక్తి అనే పాత్రలో నటిస్తుండగా.. మహదేవ్‌కు పరమభక్తురాలిగా కనిపించనుంది. ఓదెల సద్గుణ రక్షకురాలిగా ఇందులో కనిపించనుంది. ఓదెల 2 చిత్రంలో వశిష్ఠ ఎన్ సింహా, హరిప్రియ ఇతర ప్రధాన పాత్రలు పోషిస్తున్నారు. ఈ చిత్రాన్ని సంపత్ నంది టీమ్ వర్క్స్ బ్యానర్, మధు క్రియేషన్స్‌పై తెరకెక్కిస్తున్నారు. కాంతార చిత్రానికి గూస్‌బంప్స్ తెప్పించే మ్యూజిక్, బ్యాక్ గ్రౌండ్ స్కోర్ సమకూర్చిన అజనీష్ లోక్‌నాథ్ ఈ మూవీకి సంగీతం అందిస్తుండటంతో అంచనాలు భారీగా నెలకొన్నాయి. ఓదెల 2 షూటింగ్‌ను ప్రముఖ ఆధ్యాత్మిక పుణ్యక్షేత్రం కాశీలో మొదలుపెట్టారని తెలిసిందే. ఈ ఫొటోలు ఇప్పటికే ఆన్‌లైన్‌లో హల్ చల్ చేస్తున్నాయి.








# మిస్టర్ బచ్చన్ టీజర్‌పై ..పెదవి విరుపులు

దర్శకుడు హరీష్ శంకర్, రవితేజ కాంబినేషన్ లో వస్తున్న 'మిస్టర్ బచ్చన్' టీజర్ విడుదలైంది. పీపుల్స్ మీడియా ఫ్యాక్టరీ ఈ సినిమాని నిర్మిస్తోంది. టీజర్ ఫంక్షన్ కి రవితేజ వస్తాడు అనుకున్నారు, కానీ అతను రాలేదు. మామూలుగానే దర్శకుడు హరీష్ శంకర్ తన మాటలతో, సామాజిక మాధ్యమాల్లో వివాదాలతో ఉంటూ వస్తూ ఉంటాడు. అందుకేనేమో టీజర్ కన్నా, అతను మీడియా వాళ్ళతో మాట్లాడిన మాటలే ఎక్కువ వైరల్ అయినట్టుగా కనపడుతోంది.అందుకే 'మిస్టర్ బచ్చన్' టీజర్ కూడా అంత గొప్పగా లేకపోవటంతో, టీజర్ ని ఎవరూ పట్టించుకోలేదు. హరీష్ శంకర్ వ్యాఖ్యలు, వివాదాల మాటలే ఎక్కువగా అందరినీ ఆకర్షించాయని అనుకుంటున్నారు. ఈ 'మిస్టర్ బచ్చన్' సినిమా ఇంతకు ముందు అజయ్ దేవగన్ నటించిన 'ది రైడ్' సినిమాకి అనువాదంగా చేస్తున్నారు. అయితే ఈ సినిమా ఎక్కువగా ప్యాకేజీలో హరీష్ శంకర్ తీశాడని పరిశ్రమలో వినిపిస్తున్న మాట. అందుకనే ఈ సినిమాపై అంతగా ఆశలు పెట్టుకొనవసరం లేదు అని కూడా అంటున్నారు. టీజర్ ఫంక్షన్ కి రవితేజ రాకపోవటంతో రకరకాలుగా మాట్లాడు కుంటున్నారు. రవి తేజకి ఈ సినిమా ఫలితం ముందే తెలుసు, అందుకే రాలేదు అని, లేదు అతనికి ప్రొడక్షన్ హౌస్ కి మధ్య ఇంకా కొన్ని విషయాలు తేలలేదు అందుకని రాలేదు, అని అక్కడికి వచ్చిన వాళ్ళు మాట్లాడుకోవటం కనిపించింది. రవితేజ రాకపోవటంతో వచ్చిన అభిమానులు చాలా నిరాశ పడ్డారు. టీజర్ లో సినిమా గురించి ఇంకా కొంచెం రివీల్ చేస్తే బాగుండేది, హరీష్ శంకర్ టీజర్ లో విషయం చూపించలేకపోయారు అని కూడా అంటున్నారు.

# ఆ విషయంలో దళపతి విజయ్‌ను ఫాలో అవుతున్న కీర్తిసురేష్..

స్టార్ హీరోయిన్ కీర్తి సురేశ్ గురించి ప్రత్యేకంగా చెప్పాల్సిన అవసరం లేదు. తెలుగు, తమిళంలో మంచి క్రేజ్ సొంతం చేసుకుంది. విభిన్నమైన కథలను ఎంచుకుంటూ సినిమాలు చేసి ఆప్రేక్షకులను మెప్పిస్తుంది. ప్రముఖ నటి మేనక రెండో కుమార్తె కీర్తి సురేష్. ఈమె ఇదు ఎన్న మాయం చిత్రంతో తమిళ చిత్రసీమలోకి అడుగుపెట్టింది. శివకార్తీన్ సరసన నటించిన రజనీ మురుగన్ ఈ అమ్మడి టర్నింగ్ పాయింట్. ఆ తర్వాత సర్కార్, భైరవ, సామీ 2, సైరిగి, తానా మెహ్రా కూటం, అన్నదా వంటి పలు చిత్రాల్లో నటించింది. తెలుగులో నేను శైలజ సినిమాతో పరిచయం అయ్యింది. మహానటి సినిమాతో తెలుగు ప్రేక్షకులకు దగ్గరయింది. తెలుగులో ఎన్నో సూపర్ హిట్ సినిమాలు చేసి ప్రేక్షకులను అలరించింది. అంతే కాకుండా హీరోయిన్ కి ఇంపార్టెన్స్ ఇచ్చే కథలో కంటిన్యూగా నటిస్తోంది.రీసెంట్ గా తమిళ్ రఘు తాత అనేసినిమాలో నటిస్తుంది. ఈ చిత్రాన్ని ఆగస్ట్ 15న విడుదల చేసేందుకు ప్లాన్ చేస్తున్నారు మేకర్స్. సుమన్‌కుమార్ దర్శకత్వం వహించిన ఈ చిత్రంలో కీర్తి సురేష్ హీరోయిన్ గా నటిస్తుండగా, ఎం.ఎస్. భాస్కర్ రవీంద్ర విజయ్, ఆనంద్ సామి ప్రధాన పాత్రలో కనిపించనున్నారు. కేజీఎఫ్, కాంతార, సలార్ చిత్రాలను నిర్మించిన హొంబలే ఫిల్మ్స్ ఈ చిత్రాన్ని నిర్మిస్తోంది. ఇప్పటికే ఈ సినిమా టీజర్, ట్రైలర్, పాటలు అభిమానులను విశేషంగా ఆకట్టుకున్నాయి. అలాగే ఈ మూవీ ప్రమోషన్ పనులు శరవేగంగా జరుగుతున్నాయి. నటి కీర్తి సురేష్ వరుసగా ఇంటర్వ్యూలలో పాల్గొంటూ బిజీగా మారిపోయింది.తాజాగా ఓ ఇంటర్వ్యూలో కీర్తిసురేష్ ఆసక్తికర కామెంట్స్ చేసింది. కీర్తి సురేష్ ఓ ఇంటర్వ్యూలో అభిమానులతో ముచ్చటించింది. "మీ గురించి నెగిటివ్ వార్తలు, పుకార్లు, మీమ్స్, ట్రోల్స్ మొదలైనవాటిని మీరు ఎలా ఎదుర్కొంటారు?" అన్న ప్రశ్నకు కీర్తిసురేష్ఏ ఆసక్తికర సమాధానం ఇచ్చింది. కీర్తి సురేశ్ మాట్లాడుతూ.. " దళపతి విజయ్ సార్ దీని గురించి చాలా సార్లు మాట్లాడారు. అంటే నిజానిజాలు వివరిస్తే తేలిపోతుంది. అదే రూమర్‌కి వివరణ ఇస్తే అది నిజమే అవుతుంది. ఆయన చెప్పింది పూర్తిగా నిజం. మనకు అవసరం లేని వాటిపై మన శక్తిని వృధా చేసి వివరించకూడదనుకుంటే, నేను చేయను అని తెలిపింది కీర్తి. ఈ వీడియో విజయ్ ఫ్యాన్స్ సోషల్ మీడియాలో వైరల్ చేస్తున్నారు.






# డబుల్ ఇస్మార్ట్ నుంచి మరో పాట విడుదల

ఉస్తాద్ రామ్ పోతినేని , డాషింగ్ డైరెక్టర్ పూరి జగన్నాథ్‌ల డెడ్లీ కాంబినేషన్‌లో సంజయ్ దత్ పవర్ ఫుల్ పాత్రలో ,కావ్య థాపర్ కథానాయికగా తెరకెక్కిన మోస్ట్-వెయిటెడ్ పాన్ ఇండియా మూవీ 'డబుల్ ఇస్మార్ట్' ఆగస్ట్ 15న ప్రేక్షకుల ముందుకు రానుంది. ఈ సందర్భంగా సినిమా యూనిట్ ప్రమోషన్స్ కార్యక్రమాల్లో వేగం పెంచుతూ రెండు పాటలను విడుదల చేసి సినిమాను ప్రజల్లోకి తీసుకెల్లే ప్రయత్నాలు చేసింది. తాజాగా ఇప్పుడు ఈ చిత్రం మూడో సింగిల్ 'క్యా లప్డా' అంటూ సాగే పాటను విడుదల చేశారు. ఇప్పటివరకు వచ్చిన ఫస్ట్ సింగిల్ 'స్టెప్పా మార్', సెకెండ్ సింగిల్ 'మార్ ముంత చోడ్ చింత' అదిరిపోయే స్పందనను రాబట్టుకోగా ఇప్పుడు మేకర్స్ థర్డ్ సింగిల్ 'క్యా లప్డా' ప్రోమోతోనే మంచి రెస్పాన్స్ దక్కించుకుంది. తాజాగా విడుదలైన పాట కూడా వాటిని మించేలా మంచి మెలోడియస్‌గా ఉంది. మణిశర్మ మార్క్ వినిపించింది. అంతేకాదు విజువల్స్ పరంగా పరి తన గురువు ఆర్జీవీని అట్టే దించేసినట్లు ఆ క్లోజప్ షాట్లు చూస్తే ఇట్టే తెలిసి పోతుంది. పాటలో రామ్, కావ్యా థాపర్ రొమాంటిక్ కెమిస్ట్రీ వండర్ ఫుల్‌గా కుదిరింది. ఆగస్ట్ 15న స్వాతంత్య్ర దినోత్సవం రోజున ఈ సినిమా తెలుగు, తమిళం, కన్నడ, మలయాళం, హిందీ భాషల్లో ప్రపంచవ్యాప్తంగా థియేటర్లలో విడుదల చేసేందుకు ఎ÷-లాన్ చేస్తున్నారు. ప్రైమ్‌షో ఎంటర్‌టైన్‌మెంట్ నిరంజన్ రెడ్డి, చైతన్య రెడ్డి ఈ చిత్రాన్ని ఐదు భాషల్లో విడుదల చేయనున్నారు. మెలోడీ బ్రహ్మ మణిశర్మ సంగీతం అందించిన ఈ చిత్రానికి సామ్ కె నాయుడు, జియాని గియానెలీ సినిమాటోగ్రఫీ బాధ్యతను నిర్వర్తించారు.

Printed,Published by,Owened by **GADDAM NAGARAJU &** Printed at ,arun publication ,HNO 51/1 indhiramma colony,phase 1,nizampet, Hyderabad **RNI. NO TELTEL/2022/83463 &** Published at .HNO 3-123shivanagar colony,Ellanda, Wardhannapet, warangal 506313.. telangana
**EDITOR : GADDAM NAGARAJU . CELL :9494923460 . Website : WWW.tharangalu.com Email : nagarajugaddam009@gmail.com**